RNI NO .TGTEL/25/A4366

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు    జాతీయ తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో

పని చేయుటకు నియోజకవర్గాలవారీగా

విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387


PUBLISHED: TELANGANA   సంపుటి : 01   సంచిక :77   శనివారం 21 ఫిబ్రవరి 2026   ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్   పేజీలు: 08   వెల :05/-

## 2026-28 కొత్త మీడియా అక్రిడేషన్‌ల కోసం జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటుకు చర్యలు






-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్


6 లో

## గ్రామ పంచాయతీలకు గుడ్ న్యూస్ మరో రూ.387.53 కోట్లు విడుదల




2 లో

## మైత్రీవనంలో భారీ అగ్నిప్రమాదం ఇన్‌స్టిట్యూట్‌లో చిక్కుకున్న స్టూడెంట్స్



2 లో


## 2026లో నరకం చూపిస్తా అన్వేష్ ఇన్‌స్టా అకౌంట్ బ్యాన్



2 లో

## హైదరాబాద్ నుంచి పాకిస్తాన్‌కు ఫోన్..

భారీ కుట్రకు బడా ఉగ్రసంస్థ ప్లాన్



2 లో

## టీవీ సౌండ్ తగ్గించమన్నందుకు భర్తను చంపిన భార్య



2 లో

## నాంపల్లి సీబీఐ కోర్టుకు మళ్లీ బాంబు బెదిరింపు




2 లో

## 11 యుద్ధ విమానాలు కూలిపోయాయి.. ట్రంప్ నోట మళ్లీ అదే మాట..




2 లో

### బిర్యానీ మాటున స్కాం

# రెస్టారెంట్లలో రూ.70 వేల కోట్ల మోసం..!

న్యూస్ డెస్క్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): రెస్టారెంట్లపై రొటీన్ రెయిడ్ చేసిన ట్యాక్స్ అధికారులు దిమ్మతిరిగే స్కాం కనిపెట్టారు. రెస్టారెంట్ రంగంలో కనీసం రూ.70 వేల కోట్ల విలువైన స్కాం జరుగుతోందని గుర్తించారు. హైదరాబాద్‌లోని బిర్యానీ రెస్టారెంట్లపై రెయిడ్స్ సందర్భంగా ఈ షాకింగ్ విషయం వెలుగు చూసింది. దేశవ్యాప్తంగా రెస్టారెంట్లలో అధికంగా ఉపయోగించే బిల్లింగ్ సాఫ్ట్‌వేర్‌లో ఒక చిన్న ఫీచర్ సాయంతో ఈ ట్యాక్స్ ఎగవేత స్కాం జరుగుతోందని అధికారులు తెలిపారు. దేశంలోని మొత్తం రెస్టారెంట్లలో కనీసం 10 శాతం రెస్టారెంట్లలో ఉపయోగించే ఈ సాఫ్ట్‌వేర్.. చెల్లింపులు పూర్తయిన తర్వాత బిల్లును డిలీట్ చేసే అవకాశం ఇస్తుంది. దీన్ని ఉపయోగించుకొని రెస్టారెంట్ ఇండస్ట్రీలో భారీ స్కాం జరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో వెంటనే సదరు సాఫ్ట్‌వేర్ అందిస్తున్న కంపెనీని సంప్రదించారు. బ్యాక్ ఎండ్ యాక్సెస్ తీసుకొని 2019 నుంచి 2026 వరకు ఐదు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన సుమారు 60 టెరా బైట్ల డేటాను అనలైజ్ చేశారు.

రూ.2.43 లక్షల కోట్ల బిల్లు: ఈ ఆరు ఆర్థిక సంవత్సరాల్లో కలిపి మొత్తం రూ.2.43 లక్షల కోట్ల విలువైన బిల్లులను ట్యాక్స్ అధికారులు పరిశీలించారు. దీంట్లో రూ.13,317 కోట్ల బిల్లులను చెల్లింపులు పూర్తయ్యాక డిలీట్ చేసినట్లు గుర్తించారు. హైదరాబాద్‌లోని ఆయాకర్ భవన్‌లో ఏఐ, జనరేటివ్ ఏఐ సాయంతో ఈ భారీ డేటాను అనలైజ్ చేశారు. సుమారు 1.77 లక్షల రెస్టారెంట్ ఐడీలు,




జీఎస్టీ నెంబర్లు, పాన్ నెంబర్లను అధికారులు పరిశీలించారు. మొత్తంగా రూ.70 వేల కోట్ల రూపాయల విలువైన అమ్మకాలను ఐటీ రిటర్న్‌లో మాయం చేసినట్లు తెలిపారు. ఇలా చేసేందుకు రెస్టారెంట్లు పలు మార్గాలు అనుసరించినట్లు తెలుస్తోంది.

డబ్బులిస్తే బిల్లు మాయం: రెస్టారెంట్లలో పేమెంట్స్ రకరకాలుగా చేస్తారు. కొన్ని సార్లు యూపీఐ, కార్డులతో చేస్తే.. చాలామంది ఇప్పటికీ డబ్బులు ఉపయోగిస్తున్నారు. ఇలా క్యాష్ రూపంలో బిల్లు చెల్లించిన వినియోగదారుల బిల్లులను రెస్టారెంట్లు డిలీట్ చేసేస్తున్నాయి.

## తెలంగాణకు వర్షసూచన

రాష్ట్రంలో మూడు రోజులపాటు వర్షాలు

- ప్రాంతాలవారీగా వర్షాలు
- హైదరాబాద్‌లో పిడుగులు
- చలి-ఎండల మిశ్రమవాతావరణం
- ఉష్ణోగ్రతల్లో మార్పులు
- తేలికపాటి నుండి భారీ వర్షాలు




2 లో

# మూడంచెల వ్యవస్థలో మార్పులు

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ వ్యవస్థలకు చరమగీతం?

- పరోక్ష ఎన్నికల విధానానికి మార్పుల సూచనలు
- కేబినెట్ భేటీలో కీలక చర్చకు సిద్ధం
- 1999లోనే మొదలైన రద్దు ప్రయత్నాలు
- 73, 74 రాజ్యాంగ సవరణల అడ్డంకి
- ఎమ్మెల్సీ ఓటు హక్కుపై వివాదం
- కేంద్ర చట్టసవరణపై ఆధారపడిన నిర్ణయం
- వ్యవస్థ రద్దుతో రాజకీయ నిరుద్యోగం భయం

మిగతాది 2 లో


న్యూస్ డెస్క్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్)

రాష్ట్రంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ వ్యవస్థను ఎత్తివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ వ్యవస్థ వల్ల పెద్దగా ఉపయోగం లేదని, ఆ వ్యవస్థ ద్వారా ఎన్నికైన వారికి సరియైన అధికారాలు, బాధ్యతలు లేవనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లుగా సమాచారం. ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యుల స్థానంలో సర్పంచులు ఎంపీపీలను, ఎంపీపీలు జెడ్పీ చైర్మన్‌ను ఎన్నుకునే పరోక్ష విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. దీనిపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సర్కార్ పంచాయతీరాజ్?శాఖను ఆదేశించినట్లుగా సమాచారం. ఈనెల 23న జరిగే కేబినెట్?భేటీలో దీనిపై చర్చించనున్నట్టుగా తెలుస్తున్నది. ఈ విధానాన్ని ఎత్తివేస్తే ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు ఎన్నికలు అవసరంలేదని ఆలోచన చేస్తున్నట్లుగా వినికిడి. ఇతర రాష్ట్రాల్లో ఏ విధానం అమలవుతుందనే దానిపై పంచాయతీరాజ్‌శాఖ అధికారులు సమాచారం సేకరిస్తున్నట్టు తెలిసింది.




## కర్రెగుట్టల్లో కూంబింగ్ నిలిపివేయాలి

- కేంద్రానికి కూనంనేని విజ్ఞప్తి
- మావోయిస్టులతో చర్చలకు మార్గం
- అడవుల్లో చెట్ల నరికివేతపై ఆందోళన
- కార్పొరేట్ ఖనిజాలపై విమర్శలు
- జనజీవన స్రవంతిలోకి తీసుకురావాలి




2 లో

## హైకోర్టులో సీఎం రేవంత్‌కు ఊరట

- భూపాలపల్లి సభ వ్యాఖ్యల వివాదం
- గండ్ర ఫిర్యాదులపై కేసులు
- హాజరు నుంచి మినహాయింపు
- విచారణ మూడు వారాలకు వాయిదా



2 లో

## ఏఐ సమ్మిట్ చాలా బాగా జరిగింది మళ్లీ కేంద్రంపై శశిథరూర్ ప్రశంసలు

న్యూస్ డెస్క్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి కేంద్ర ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ చాలా బాగా జరిగిందంటూ కొనియాడారు. పెద్ద కార్యక్రమాల్లో కొన్ని అవాంతరాలు జరుగుతుంటాయని.. అయినా కూడా కేంద్రం చాలా బాగా నిర్వహించిందని మెచ్చుకున్నారు.

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఏఐ సమ్మిట్‌ను విమర్శించారు. "అస్తవ్యస్తమైన ప్రజా సంబంధాల ప్రదర్శన" అని అభివర్ణించారు. చైనా ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కూడా తీవ్రంగా తప్పుపట్టారు.

ఫిబ్రవరి 17న జరిగిన శిఖరాగ్ర సమావేశాల ప్రారంభ రోజున పొడవైన క్యూలు, భారీ జనసమూహం, లాజిస్టికల్ సమస్యలు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. భద్రతా సిబ్బంది నుంచి స్పష్టమైన సూచనలు లేకుండానే గేట్లు మూసేశారని సందర్శకులు తెలిపారు.



2 లో

పెద్ద ఎత్తున వార్తలు హల్‌చల్ చేశాయి. అలాగే గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం వివాదానికి దారితీసింది. "ఓరియన్" అనే రోబోటిక్ కుక్కపై విమర్శలు రావడంతో ఆ విశ్వవిద్యాలయాన్ని ఎక్స్‌పో స్థలాన్ని ఖాళీ చేయమని కోరారు..

## అందుకే మీకు చులకనయ్యాం

### అక్బరుద్దీన్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఫైర్

న్యూస్ డెస్క్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రెడ్డి, కాపు, వెలమ ఎవరైనా తన కాళ్ల దగ్గరకు రావాల్సిందేనని ఎంఐఎం పార్టీ నేత, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై రాకేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్బరుద్దీన్ హిందువులను హీనంగా మాట్లాడుతున్నారని అన్నారు. సిగ్గు శరం లేదని జాతి హిందువులదని అన్నారు. రెడ్డి, కాపు, వెలమ అంటూ కులాలతో విడిపోయారని అదే మీకు చులక అయ్యిందన్నారు. కానీ ఇప్పుడు హిందువులుగా మారుతున్నామని చెప్పారు. చత్రపతి శివాజీ స్ఫూర్తితో హిందువులగానే ఉంటామన్నారు. ఇంకా హిందువులను తిట్టాలని చీము నెత్తురు లేని జాతిని తిడితేనే ఏకం అవుతారని అన్నారు. హిందువులను ఓవైసీ పాములు అంటున్నాడని.. పాములైతేనే మీరు 3కోట్లనుండి 20 కోట్లు అయ్యారా అని ప్రశ్నించారు. మీరు పాములు



2 లో

కాబట్టే పాకిస్తాన్, బంగ్లాదేశ్ లో హిందులపై దాడులు చేశారని మండిపడ్డారు. అక్కడ పాములై కరుస్తున్నారని అన్నారు. ఇక్కడ ప్రేమతో చేరదీస్తే కాటు వేస్తున్నారని అన్నారు. ఒవైసీ బ్రదర్స్ అంటేనే హిందులకు బద్ధ శత్రువులు అని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే ఇటీవల కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం అక్బరుద్దీన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

# మూడంచెల వ్యవస్థలో మార్పులు- ఎంపీటీసీ, జెడ్పీటీసీ వ్యవస్థలకు చరమగీతం?

మొదటి పేజీ తరువాయి

ఈ విధానాన్ని ఎత్తివేస్తే ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు ఎన్నికలు అవసరంలేదని ఆలోచన చేస్తున్నట్లుగా వినికిడి. ఇతర రాష్ట్రాల్లో ఏ విధానం అమలవుతుందనే దానిపై పంచాయతీరాజ్ శాఖ అధికారులు సమాచారం సేకరిస్తున్నట్టు తెలిసింది. పంచాయతీరాజ్ ఇచ్చే నివేదిక ఆధారంగా చట్టపరంగా, రాజకీయంగా ఇది సాధ్యం అవుతుందా? లేదా? అనేదానిపై పూర్తి వివరాలు సేకరించాకే ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుందని తెలుస్తోంది.

చట్టసవరణలో కేంద్రం విఫలం..

పంచాయతీరాజ్‌లో ప్రస్తుతం మూడెంచల వ్యవస్థలో ఐదుగురు ప్రజాప్రతినిధులను ఎన్నుకునే విధానం కొనసాగుతోంది. ఇది1995 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ వ్యవస్థ ఏర్పడిన నాటి నుంచి ఈ విధానాన్ని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాలు వ్యతిరేకిస్తున్నాయి. గ్రామంలో సర్వ అధికారాలు ఉన్న సర్పంచ్‌కు మండల పరిషత్‌లో ఎలాంటి అధికారం లేదు. మండలంలో అధికారాలు ఉన్న ఎంపీపీకి జిల్లా పరిషత్‌లో ఎటువంటి అధికారం లేదు. ఒక వ్యవస్థకు మరోక వ్యవస్థ సంబంధాలు లేకపోవడంతో కొత్తగా తీసుకొచ్చిన ఎంపీటీసీ, జెడ్పీటీసీలను రద్దు చేసి గతంలోనే లాగా ఎంపీపీలను సర్పంచ్‌లు.. జెడ్పీ చైర్మన్‌లను నేరుగా ప్రజలే ఎన్నుకునే విధానాన్ని తీసుకురావడానికి 1999లో అప్పటి టీడీపీ ప్రభుత్వం రెండో టర్మ్‌లో తీవ్ర ప్రయత్నాలు చేసింది. నాటి సీఎం చంద్రబాబు, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న ఎమిలినేటి మాధవరెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేశారు. చట్టసవరణ కూడా సిద్ధం అయింది. కేంద్రంలో నాడు ఉన్న బీజేపీ ప్రభుత్వం కూడా చట్ట సవరణ చేసింది. కానీ, రాజ్యసభలో బీజేపీకి బలం లేదు. దీంతో ఆనాడు రాజ్యసభలో కాంగ్రెస్ సీనియర్ నేతమణిశంకర్ అయ్యర్.. కాంగ్రెస్ తెచ్చిన 73, 74 చట్టసవరణ స్ఫూర్తికి వ్యతిరేకంగా ఉన్న ఈ చట్టసవరణను వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటించడంతో చట్టసవరణ నిలిచిపోయింది. నాటి నుంచి నేటివరకు అనేక మార్లు దీనిని సవరించాలని ప్రయత్నాలు జరిగినా సాధ్యం కాలేదు. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు సైతం దీనిపై ప్రయత్నాలు జరిగినా సాధ్యపడలేదు. తాజాగా సీఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధానం సరికాదని అనే ఆలోచనకు వచ్చినట్టు సమాచారం. ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించడానికి సమయం అసన్నమైన తరుణంలో దీనిపై చర్చ జరుగుతున్నట్టు సమాచారం.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు..

ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే అధికారం ఉంది. సర్పంచ్‌లకు మాత్రం లేదు. దీంతో సర్పంచులు తమకు ఓటు హక్కు కల్పించాలని కోరుతున్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీలు సైతం తమకు అధికారాలు ఇవ్వాలని కోరుతున్నారు. మండలాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో తమకు ప్రత్యేకంగా సీటు కేటాయించాలంటూ కొన్నేండ్లుగా డిమాండ్? చేస్తున్నారు. వీటన్నంటికీ పరిష్కారం ఈ వ్యవస్థను ఎత్తివేయడం ద్వారా దోరుకుతుందనే అంచనాకు ప్రభుత్వం వచ్చినట్టు సమాచారం. ఎంపీటీసీ, జెడ్పీటీసీ వ్యవస్థలో మార్పులు కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేస్తే తప్ప సాధ్యం కాదని పంచాయతీరాజ్ నిపుణులు స్పష్టంచేస్తున్నారు. గతంలో దీని కోసం జరిగిన ప్రయత్నాలను గుర్తు చేస్తున్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ వ్యవస్థ అవసరం లేదనే అభిప్రాయం అత్యధిక శాతం ఉన్నా... దానికి చట్టసవరణ చేసే అధికారం మాత్రం కేంద్రానికి ఉండటంతో ఎవరూ ఏమి చేయలేకపోతున్నారని తెలుస్తున్నది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసే విజ్ఞప్తిని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎంతవరకు సమ్మతిస్తుందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

వ్యవస్థ రద్దుతో రాజకీయ నిరుద్యోగం..

అదే సమయంలో రాజకీయంగా వేలాది మందికి ఈ వ్యవస్థ గుర్తింపును, పదవులను కల్పిస్తోందని.. దాన్ని రద్దు చేస్తే పార్టీల్లో రాజకీయ నిరుద్యోగం పెరిగే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. దీనిపై కాంగ్రెస్ పార్టీలోనే భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఎంపీటీసీ, జెడ్పీటీసీ వ్యవస్థను రద్దు చేస్తే పార్టీ కేడర్‌లో వేలాది మందికి ఏ విధంగా పదవులు సర్దుబాటు చేయగలుగుతామని, వారికి రాజకీయంగా గుర్తింపు పొందడానికి ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని చెబుతున్నారు. అదే సమయంలో గతంలో కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా ఎంపీటీసీ, జెడ్పీటీసీ వ్యవస్థను.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తే తప్పుడు సంకేతాలు వెళతాయనే ప్రశ్న కూడా ఉత్పన్నమవుతుందని చెబుతున్నారు. కాగా, రేవంత్ రెడ్డి జెడ్పీటీసీ నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని.. ఈ వ్యవస్థను ముఖ్యమంత్రి రద్దు చేయరనే అభిప్రాయాన్ని పార్టీలోని కొందరు వ్యక్తంచేస్తున్నారు.

# హైదరాబాద్ నుంచి పాకిస్తాన్‌కు ఫోన్.. భారీ కుట్రకు బడా ఉగ్రసంస్థ ప్లాన్

న్యూస్ డెస్క్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): హైదరాబాద్ కేంద్రంగా మరో భారీ ఉగ్రకుట్ర బట్టబయలైంది. అరెస్ట్ అయి.. నగరంలోని చంచల్‌గూడ జైలులో ఉన్న వ్యక్తి.. ఏకంగా జైలునుంచే ప్లాన్ వేశాడు. ఈ కుట్ర తాజాగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. గత దసరా పండుగ రోజున హైదరాబాద్‌లో వరుస పేలుళ్లకు ప్రణాళిక చేసి విధ్వంసం సృష్టించేందుకు ప్రయత్నించారన్న ఆరోపణల కేసులో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. మూసారాంబాగ్‌కు చెందిన అబ్దుల్ జాహెద్ అలియాస్ మోటు, అక్బర్‌బాగ్‌కు చెందిన మహ్మద్ సమీయుద్దీన్ అలియాస్ అబ్దుల్ సమి, మాజ్ హసన్ ఫరూక్ అలియాస్ మాజ్‌లను పోలీసులు అరెస్టు చేశారు. వీరి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అంతకుముందు మూసారాంబాగ్, చంపాపేట్, మలక్‌పేట్ తదితర ప్రాంతాల్లోని పలు నివాసాల్లో పోలీసులు మెరుపు సోదాలు చేశారు.

అయితే.. ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో ఉన్న లష్కరే తోయిబా ఉగ్రవాది జాహెద్ ఈ మధ్య తరచుగా పాకిస్తాన్‌లో ఉన్న తన సోదరుడు మాజీద్‌తో తరచూ ఫోన్‌లో మాట్లాడుతున్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించినట్లు సమాచారం. ఈ విషయాన్ని నిర్ధారించుకునేందుకు నిఘా వర్గాల బృందం ఈ నెల 17న హైదరాబాద్ నగరానికి వచ్చినట్లు తెలుస్తోంది. నగరంలో మరోసారి భారీ కుట్రకు లష్కరే తోయిబా ప్లాన్ చేస్తోందని నిఘా వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. ఇందుకు అవసరమైన నియామకాలు కూడా చేపట్టారని, అవసరమైన ఆర్థిక సాయం పాకిస్తాన్ నుంచి అందినట్లు అప్పట్లోనే జాహెద్ పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా అంగీకరించాడు. మరోవైపు ఈ విషయంపై ఆరా తీయగా, జైలు నుంచి మాజిద్ ఫోన్ మాట్లాడుతున్న విషయంలో ఎలాంటి అనుమానం లేదని నిఘా విభాగానికి చెందిన ఒక అధికారి స్పష్టం చేశారు.

## టీవీ సౌండ్ తగ్గించమన్నందుకు భర్తను చంపిన భార్య

న్యూస్ డెస్క్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఇటీవలి కాలంలో పురుషులపై సైతం దారుణాలు పెరిపోతున్న సంగతి తెలిసిందే. భర్తలను భార్యలు, ప్రియుడిని ప్రియురాళ్లు హతమారుస్తున్న ఘటనలు తరచూ జరగటం ఆందోళన కలిగిస్తోంది. క్షణికావేశంలో కొందరు హత్య చేస్తే, అక్రమ సంబంధాలు ఇతర కారణాల వల్ల మరికొందరు దారుణాలకు పాల్పడుతున్నారు. ఇక ఇప్పుడు ఏపీలోనూ అలాంటి ఘటనే చోటు చేసుకుంది. గుంటూరు జిల్లాలో టీవీ సౌండ్ తగ్గించమని అడిగినందుకు భార్య తన భర్తను దారుణంగా హత్య చేసింది. మంగళగిరి టిడ్కో ఇళ్ల సముదాయంలో అహ్మద్ తన భార్య క్రాంతితో కలిసి నివాసం ఉంటున్నాడు. కాగా ఇద్దరూ కలిసి ఇంట్లో టీవీ చూస్తున్న సమయంలో సౌండ్ తగ్గించమని భార్యను అహ్మద్ కోరాడు.

భార్య తగ్గించేందుకు నిరాకరించడంతో ఇరువురి మధ్య గొడవ మొదలైంది. ఆ ఘర్షణ కాస్తా తారాస్థాయికి చేరడంతో క్రాంతి తన భర్త అహ్మద్‌ను కత్తితో పొడిచింది. తీవ్రగాయాలపాలైన అహ్మద్ ను విజయవాడ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ కన్నుమూశాడు. అహ్మద్, క్రాంతి ఏడాది క్రితమే ప్రేమ వివాహం చేసుకోవడం గమనార్హం. మరోవైపు ఇప్పటికే క్రాంతికి వివాహం అవ్వగా భర్త ఓ కేసులో జైలుకు వెళ్లినట్టు తెలుస్తోంది. తరవాత అమ్మద్ తో వివాహేతర సంబంధం ఏర్పడగా వీరిద్దరూ ఏడాదిగా కలిసి ఉంటున్నారు. ఈ క్రమంలో వివాహం కూడా చేసుకున్నారు. అహ్మద్ ఏసీ మెకానిక్ గా పనిచేస్తున్నట్టు సమాచారం.

# తెలంగాణకు వర్షసూచన

న్యూస్ డెస్క్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెదర్ మ్యాన్ బాలాజీ పేర్కొన్నారు. ఫిబ్రవరి 22 నుండి 24వ తేదీ వరకు రాష్ట్రంలో పిడుగులతో కూడిన తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఫిబ్రవరి 22న సెంట్రల్, తూర్పు తెలంగాణ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 23, 24 తేదీల్లో సెంట్రల్ తెలంగాణతో పాటు, తూర్పు, ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణ ప్రాంతాల్లో తేలికపాటి నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

ఇక ఈ సమయంలో హైదరాబాద్ లోనూ పిడుగులతో కూడిన వర్షాలు కురురుస్తాయని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం రాష్ట్రంలో భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. ఉదయం వేళల్లో చలి వణికిస్తోంది. హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఫిబ్రవరి వచ్చినా చలి పంజా విసురుతూనే ఉంది. మరోవైపు మధ్యాహ్నం సమయాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఇక ఇప్పుడు మరో రెండు రోజుల్లో వర్షాలు ఉండటంతో రాష్ట్రంలో వాతావరణంలో మరిన్ని మార్పులు వచ్చే అవకాశం ఉంది.

# ఏఐ సమ్మిట్ చాలా బాగా జరిగింది.. మళ్లీ కేంద్రంపై శశిథరూర్ ప్రశంసలు

మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉంటే ఏఐ సమ్మిట్ నిర్వహణను రాహుల్ గాంధీ తప్పుపడితే.. శశిథరూర్ మాత్రం అభినందించారు. “శిఖరాగ్ర సమావేశానికి వెళ్లే అవకాశం నాకు లభించకపోయినా శుక్రవారం నేను ఇక్కడ మాట్లాడుతున్నాను. నాకు అర్థమైనంత వరకు మొదటి రెండు రోజులు చాలా బాగా గడిచాయి. కొన్ని లోపాలు, కొన్ని సంస్థాగత విషయాలు ఉన్నాయి. ఇవి ఒక పెద్ద కార్యక్రమంలో జరుగుతాయి.” అని శశిథరూర్ తెలిపారు.

ఇటీవలే శశిథరూర్‌తో కాంగ్రెస్ పెద్దలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలపై చర్చించారు. కేరళ ఎన్నికల వేళ ఇదో శుభపరిణామంగా భావించారు. మళ్లీ ఇంతలో ఏమైందో ఏమో తెలియదు గానీ.. మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని శశిథరూర్ ప్రశంసించారు.

# బిర్యానీ మాటున స్కాం.. రెస్టారెంట్లలో రూ.70 వేల కోట్ల మోసం..!

మొదటి పేజీ తరువాయి

అది కూడా ఇన్‌కం ట్యాక్స్ ఫైల్ చేయాల్సిన ముందే ఇలా చేసి, ఆదాయాన్ని తక్కువగా చూపిస్తున్నాయి. కొన్నిసందర్భాల్లో ఏకంగా కొన్నిరోజుల బిల్లింగ్ డేటాను పూర్తిగా డిలీట్ చేసేస్తున్నాయి. పలు రెస్టారెంట్లు ఏకంగా 30 రోజుల డేటా డిలీట్ చేసి, తక్కువ ఆదాయంతో ఐటీ రిటర్న్ ఫైల్ చేసినట్లు అధికారులు గుర్తించారు. కొన్ని రెస్టారెంట్లయితే బిల్లులు అలాగే ఉంచేసి, ఐటీ రిటర్న్‌లో మాత్రం అబద్ధపు లెక్కలు చూపించినట్లు తేలింది.

ఇలా బిల్లింగ్ మోసాలతో భారీగా ట్యాక్స్ ఎగ్గొట్టిన రాష్ట్రం కర్ణాటక. హైదరాబాద్‌లో విషయం బయటపడటంతో నెమ్మదిగా దేశవ్యాప్తంగా ఈ బిల్లింగ్ సాఫ్ట్‌వేర్ ఉపయోగించే రెస్టారెంట్ల డేటాను అధికారులు పరిశీలించారు. దీంట్లో దక్షిణాది రాష్ట్రాల్లోని రెస్టారెంట్లు ఎక్కువ స్కాం చేస్తున్నట్లు తేలింది. కర్ణాటకలో రూ.2000 కోట్ల విలువైన బిల్లులు డిలీట్ చేయగా.. తెలంగాణలో రూ.1500 కోట్ల విలువైన బిల్లులు, తమిళనాడులో రూ.1200 కోట్ల విలువైన బిల్లులు డిలీట్ చేసినట్లు తేలింది. మహారాష్ట్ర, గుజరాత్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

ఏపీ, తెలంగాణల్లో కలిపి 3,734 పాన్ కార్డుల డేటాను పరిశీలించగా.. ఏకంగా రూ.5,141 కోట్ల అమ్మకాలను తప్పుగా చూపించినట్లు అధికారులు గుర్తించారు. రెండు రాష్ట్రాల్లోని 40 రెస్టారెంట్లను టార్గెట్ చేసి అనలైజ్ చేస్తే.. ఈ రెస్టారెంట్లలోనే సుమారు రూ.400 కోట్ల స్కాం జరిగినట్లు తేలింది. కొన్ని సందర్భాల్లో 27 శాతం వరకు అమ్మకాలను ఈ రెస్టారెంట్లు లెక్కల్లో చూపలేదని అధికారుగు గుర్తించారు. ఇదంతా కూడా ఒక బిల్లింగ్ సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన డేటా తీస్తేనే బయటపడిన స్కాం. ఈ క్రమంలో మిగతా బిల్లింగ్ సాఫ్ట్‌వేర్‌లను కూడా పరిశీలించాలని ట్యాక్స్ విభాగం భావిస్తున్నట్లు సమాచారం.

## నాంపల్లి సీబీఐ కోర్టుకు మళ్లీ బాంబు బెదిరింపు

న్యూస్ డెస్క్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఇటీవల హైదరాబాద్ నాంపల్లి సీబీఐ కోర్టుకు వరుస బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. బాంబు స్క్వాడ్ తనిఖీలు చేసి.. అదంతా ఫేక్ అని తేల్చేవారు. తాజాగా మళ్లీ నాంపల్లి సీబీఐ కోర్టుకు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. అప్రమత్తమైన పోలీసులు, బాంబ్ స్క్వాడ్ కోర్టుకు చేరుకుని సిబ్బందిని ఖాళీ చేయించి తనిఖీలు చేపట్టారు. రెండ్రోజుల క్రితం కూడా ఇదే తరహా బాంబు బెదిరింపు మెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. ఆ బెదిరింపులకు పాల్పడింది తమిళనాడుకు చెందిన పోలీసులని, తమకు ఉన్న వేధింపుల కారణంగానే ఏం చేయాలో తెలియక కోర్టులను టార్గెట్ చేసుకుని ఇలా బెదిరింపులకు పాల్పడినట్లు తెలిసింది. తాజాగా మెయిల్ ను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఆ మెయిల్ ఎవరు పంపారు ? ఎక్కడి నుంచి వచ్చిందని తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యారు.

# 11 యుద్ధ విమానాలు కూలిపోయాయి.. ట్రంప్ నోట మళ్లీ అదే మాట..

న్యూస్ డెస్క్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని మరోసారి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించుకున్నాడు. “మీరు (భారత్, పాక్) ఘర్షణ పడితే ప్రతీ దేశంపై 200 శాతం సుంకాలు విధిస్తానని నేను చెప్పాను. డబ్బు కోల్పోయే పరిస్థితి వస్తే మనం పోరాడాలని అనుకోము” అని అమెరికా అధ్యక్షుడు బోర్డ్ ఆఫ్ పీస్ ప్రారంభ సమావేశంలో అన్నారు. గతేడాది ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ , పాక్ మధ్య యుద్ధాన్ని ఆపింది తానే అని ట్రంప్ ఇప్పటికే చాలా సార్లు ప్రకటించారు. అయితే, కాల్పుల విరమణలో మూడో దేశం ప్రమేయం లేదని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది.

“ యుద్ధం జోరుగా సాగుతోంది. విమానాలు కూలిపోతున్నాయి. 11 జెట్లు కూలిపోయాయి. చాలా ఖరీదైన జెట్లు. నేను వారిద్దరితో ఫోన్‌లో మాట్లాడాను. నాకు ప్రధాని మోడీ బాగా తెలుసు. నా మాట వినకుంటే మీ ఇద్దరితో (భారత్, పాక్)తో వాణిజ్య ఒప్పందాలు చేసుకోనని చెప్పా” అని ట్రంప్ అన్నారు. తన ఫోన్ కాల్స్ వల్లే ఉద్రిక్తతలు తగ్గాయని మోడీ, షెహబాజ్ షరీఫ్‌లో మాట్లాడి ఒప్పందం కుదిర్చానని అన్నారు. 25 మిలియన్ల మంది ప్రాణాలు కాపాడినందుకు పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ తనను అభినందించారని ట్రంప్ చెప్పుకొచ్చారు.

# అందుకే మీకు చులకనయ్యాం

## అక్బరుద్దీన్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఫైర్

మొదటి పేజీ తరువాయి



ముఖ్యమంత్రులు రెడ్డి అయినా, రావు అయినా తమ వద్దకే రావాలని అన్నారు. ముఖ్యమంత్రుల వద్దకు తామకు వెళ్లమని చెప్పారు. పనులు కావాలన్నా, అధికారం కావాలన్నా సీఎంలే రావాలన్నారు. తమ మద్దతు లేకుండా రాజకీయాలు చేయడం సాధ్యం కాదని వ్యాఖ్యానించారు. ఎంఐఎం మద్దతు రాష్ట్రంలో కేవలం ఒక ప్రాంతానికి పరిమితం కాదని, తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేసే శక్తి తమ పార్టీకి ఉందన్నారు.

# గ్రామ పంచాయతీలకు గుడ్ న్యూస్ మరో రూ.387.53 కోట్లు విడుదల

న్యూస్ డెస్క్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం మరోసారి తీపి కబురు చెప్పింది. తాజాగా 15వ ఆర్థిక సంఘం కింద మూడవ విడతలో భాగంగా 387.53 కోట్లు విడుదల చేసింది. మొదటి విడతలో భాగంగా ఇప్పటికే రూ. 259.36 కోట్లు విడుదల కాగా రెండో విడత కింద రూ. 387 కోట్లు విడుదల చేసింది. తాజాగా మూడో విడత నిధులు రిలీజ్ చేయడంతో దీంతో ఇప్పటివరకు 1034.42 కోట్లు విడుదలయ్యాయి. కేంద్రం నుంచి దశల వారీగా విడుదలైన నిధులలోనుంచి తెలంగాణ ఆర్థిక శాఖ గత మంగళవారం గ్రామ పంచాయతీలకు రూ. 256 కోట్లను విడుదల చేస్తూ ఉత్తర్వుల జారీ చేసింది. కాగా దాదాపు 2 ఏళ్ల పాటు తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఆలస్యం కావడంతో 15వ ఆర్థిక సంఘం కింద కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయి.

ఇంకా పెండింగ్ లో 200 కోట్లు: గతేడాది డిసెంబర్ లో రాష్ట్రంలోని పంచాయతీల్లో కొత్త పాలక వర్గాలు కొలువుదీరడంతో కేంద్రం నుంచి నిధులు విడుదలవుతుండగా వాటిని క్రమంగా రాష్ట్రం పంచాయతీలకు రిలీజ్ చేస్తోంది. కాగా తెలంగాణకు కేంద్రం ఇంక రూ.2000 కోట్లు బాకీ ఉంది. గ్రామాల అభివృద్ధి కోసం పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్రానికి తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు కేంద్ర విడుదల చేసిన నిధులను గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు, పెండింగ్ బిల్లుల చెల్లింపులకు వెచ్చించాలని ఆదేశించారు.

# మైత్రీవనంలో భారీ అగ్నిప్రమాదం.. ఇన్‌స్టిట్యూట్‌లో చిక్కుకున్న స్టూడెంట్స్

న్యూస్ డెస్క్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): భాగ్యనగరం నడిబొడ్డున ఉన్న అమీర్ పేట్ సమీపంలోని మైత్రీవనం వద్ద అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం ఉదయం నీలగిరి బ్లాక్ భవనంలో నాల్గవ అంతస్తులో ఉన్న ఓ కోచింగ్ సెంటర్లో మంటలు చెలరేగి దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది స్పాట్ కు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇన్ స్టిట్యూట్ లో చిక్కుకున్న విద్యార్థులను బాల్కనీ నుంచి కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఇన్ స్టిట్యూట్ లో అగ్నిప్రమాదం జరగడంతో ఆ ప్రాంతమంతా ఉలిక్కిపడింది. స్టూడెంట్స్, ఉద్యోగులు ఆ భవనం వద్దకు చేరుకుని సహాయకచర్యల్లో పాల్గొంటున్నారు. భవనం కింద అంతా వ్యాపార సముదాయాలు ఉండటం, బిల్డింగ్ అంతటా భారీ హోర్డింగ్స్ ఉండటంతో సహాయక చర్యలు కష్టతరంగా మారినట్లు తెలుస్తోంది. ఎవరైనా ప్రమాద వశాత్తూ కిందపడినా గాయాలు కాకుండా ఉండేందుకు సేఫ్టీ నెట్ ను పరిచారు. కోచింగ్ సెంటర్ ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల నుంచి విద్యార్థులను బయటకు తీసుకొచ్చే వీల్లేకపోవడంతో.. పెద్ద పెద్ద నిచ్చెనలతో బాల్కనీ నుంచి విద్యార్థులను కిందికి దించిన అగ్నిమాపక సిబ్బంది.

# 2026లో నరకం చూపిస్తా అన్వేష్ ఇన్‌స్టా అకౌంట్ బ్యాన్




న్యూస్ డెస్క్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ప్రపంచ యాత్రికుడిగా ఫేమస్ అయిన అన్వేష్ కు మెటా షాకిచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల అతను చేసిన కొన్ని వీడియోలు నెట్టింట తీవ్రదుమారానికి దారితీయడంతో పలువురి ఫిర్యాదులు, వరుసగా నెటిజన్లు ఇన్ స్టా ఐడీకి రిపోర్టు చేయడంతో మెటా ఋఝఋఝఅజవంష్ఖుఋ5 ఇన్ స్టా అకౌంట్ ను బ్యాన్ చేసింది. తాజాగా దీనిపై అన్వేష్ స్పందించాడు. మరో ఇన్ స్టా అకౌంట్ ఓపెన్ చేసి.. అందులో తన రియాక్షన్ వీడియో పోస్ట్ చేశాడు.

“ఇన్ స్టాగ్రామ్ ఛానల్ పోయినందుకు నాకేం బాధ లేదు. రూపాయి రాని ఇన్ స్టాగ్రామ్ ఉంటే ఏంటి పోతే ఏంటి. ఇన్ స్టా ఛానల్స్ prapranchayatrikuduu, naa_anveshana5, యూట్యూబ్ ఛానల్స్ naa anveshana, prapancha yatrikudu నాకు రెండు చేతులు, రెండు కాళ్లు లాంటివి. ఫేస్ బుక్ అకౌంట్ నా బాడీతో సమానం. ఎన్ని అకౌంట్లు బ్యాన్ చేసినా వీడియోలు చేయడం ఆపను. అన్నీ బ్యాన్ చేసినా.. వాటన్నింటినీ నడిపించే నా బుర్రని ఏం చేయలేరు. ఒక చేతిని విరగ్గొడితే ఇంకొ చెయ్యి, రెండుకాళ్లతో ముందుకు వెళ్తా. రెండో చెయ్యి పోతే రెండు కాళ్లు, కాళ్లు కూడా తీసేస్తే బాడీతో పాకుకుంటూ వెళ్తా. దానిని తీసేస్తే నా బుర్రే ఆయుధంగా పనిచేస్తది. ఎవరెన్ని చేసినా.. నేను చేయాల్సింది చేస్తా. ఇన్ స్టాలో ఎలాంటి ప్రమోషన్లు, లింకులు ఇవ్వలేదు. అయిన్ బ్యాన్ చేయించారు. 2026లో బత్తాయిలకు నరకం చూపిస్తా. యూట్యూబ్ నుంచే లాస్ట్ మంత్ రూ.8 లక్షల ఇన్కమ్ వచ్చింది.” అని అన్వేష్ తాజా వీడియోలో చెప్పుకొచ్చాడు. ఈ వీడియో కింద పాజిటివ్ కామెంట్స్ రావడం గమనార్హం. మా సపోర్ట్ నీకే అంటూ.. నెటిజన్లు అన్వేష్ కు మద్దతిస్తున్నారు.

# కర్రెగుట్టల్లో కూంబింగ్ నిలిపివేయాలి

న్యూస్ డెస్క్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): కర్రెగుట్టల్లో తక్షణమే కూంబింగ్ చర్యలు తక్షణమే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. మావోయిస్టులు చర్చలకు వచ్చేందుకు మార్గం సుగమం చేయాలని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మావోయిస్టులు సైతం జనజీవనస్రవంతిలోకి వచ్చి, మార్క్సిస్టు సిద్ధాంతాన్ని విస్తరించేలా ఎత్తుగడలను మార్చుకోవాలని సూచించారు. అడవుల్లోని లక్షల కోట్ల ఖనిజ సంపద కోసం మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ జార్ఖండ్‌లో లక్షలాది చెట్లు నరికివేయడాన్ని నిలిపివేయాలన్నారు.

ఒకదగ్గర చెట్టును తొలగించాలంటే, మరో ప్రాంతంలో కొత్త మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్న గ్రీన్ ట్రైబ్యునల్ తీర్పు ఆసరాగా ఈ చర్యలకు పాల్పడడం సమంజసం కాదని, అడవిలో ప్రకృతి సహజంగా పెరిగిన చెట్లను కొట్టేసి, ఇతర ప్రాంతంలో అన్ని చెట్లు పెంచడం సాధ్యమా అని ప్రశ్నించారు. కార్పొరేట్ ఖనిజ సంపదను అప్పగించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నారని కూనంనేని విమర్శించారు. నక్సల్స్ పేరు చెప్పి మానవ హననానికి పాల్పడడం మానవత్వానికే మచ్చ అని అన్నారు. విశాల దృక్పథంతో ఆలోచించి వారిని జనజీవన స్రవంతిలో తీసుకురావడానికి ప్రభుత్వం తరపున కూడా కృషి చేయాలని సాంబశివరావు అన్నారు.

# హైకోర్టులో సీఎం రేవంత్‌కు ఊరట

న్యూస్ డెస్క్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): హైకోర్టులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వల్ప ఊరట లభించింది. 2023లో భూపాలపల్లి పర్యటన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పలు బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నేత గండ్ర వెంకటరమణారెడ్డి పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో తనపై రేవంత్ రెడ్డి ఆధారాలు లేని ఆరోపణలు చేశారని మొగులపల్లి పోలీస్ స్టేషన్‌లో గండ్ర వెంకటరమణారెడ్డి రెండు ఫిర్యాదులు చేశారు. అయితే.. ఈ రెండు కేసులను కొట్టివేయాలని సీఎం రేవంత్ రెడ్డి సైతం గతంలోనే క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా భూపాలపల్లి కోర్టులో హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని మరో పిటిషన్ దాఖలు చేశారు. గురువారం విచారణకు స్వీకరించిన కోర్టు.. భూపాలపల్లి కోర్టులో హాజరు నుంచి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. అంతకుముందు కౌంటర్ దాఖలుకు గండ్ర వెంకటరమణారెడ్డి తరపు న్యాయవాది కోర్టును కోరారు.

# వ్యవసాయ యంత్రీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయి

- 50శాతం సబ్సిడీతో వ్యవసాయ యంత్రాలను ప్రభుత్వం అందిస్తోంది
- రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ యంత్రీకరణ పద్ధతులను పాటించాలి
- ఏ పథకం వచ్చిన మొదట ప్రారంభించేది మన నియోజకవర్గంలోనే
- వ్యవసాయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతోంది
- సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి






తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఫిబ్రవరి 20: స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం జనగామ జిల్లా పరిధిలోని 5మండలాల నుండి 30మంది లబ్ధిదారులకు సబ్సిడీపై రోటవెటర్స్, బేయిలర్స్ వంటి వ్యవసాయ పనిముట్లను లబ్ధిదారులకు పంపిణి చేశారు. అలాగే డిఆర్ డిఏ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు సబ్సిడీపై అందించిన చేపల విక్రయ మొబైల్ వ్యాన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ...రైతులపై ఆర్థిక భారం తగ్గించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. రైతులు ఆత్మగౌరవంతో జీవించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. రైతుల పట్ల గతంలో ఎప్పుడూ లేనంతగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.సాగునీటి ప్రాజెక్టులు, సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ, పంటల మద్దతు ధరలు, రైతు భరోసా వంటి పథకాల ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామాల నుంచి ఎంపికైన 30 మంది లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు అందజేయడం జరిగిందని, అర్హులైన లబ్ధిదారులకు 15 రోజుల్లోనే పనిముట్లు అందజేయాలని అధికారులు సూచించారు.అలాగే సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, రైతు సంఘాల ద్వారా ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఎంపీ పేర్కొన్నారు. రైతులు ఆధునిక పరికరాలను వినియోగించుకొని దిగుబడులు పెంచుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ....ప్రస్తుతం వ్యవసాయం లాభసాటిగా ఉండడం లేదని, వ్యవసాయ పెట్టుబడి భారం అవుతుందని అన్నారు.అందుకే ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ పనులకు యంత్రీకరణ చేసేందుకు ప్రోత్సహం అందిస్తోందని తెలిపారు. వ్యవసాయ యంత్రీకరణకు 50శాతం సబ్సిడీతో పనిముట్లను ప్రభుత్వం అందిస్తోందని వెల్లడించారు. కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ యంత్రీకరణ పద్ధతులను రైతులు పాటించాలని తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మొట్ట మొదటిగా మన నియోజకవర్గంలోనే ఈ సబ్సిడీ వ్యవసాయ పనిముట్ల పంపిణి చేసుకుంటున్నామని తెలిపారు. ఏ పథకం వచ్చిన మొదట ప్రారంభించుకునేది మన నియోజకవర్గంలోనే అని అన్నారు. వ్యవసాయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో పని చేస్తుందని అన్నారు. నిన్నటి నుండే సన్నాలకు బోనస్, రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ అవుతున్నాయని తెలిపారు. వీటితో పాటు వ్యవసాయానికి ఉచిత విద్యుత్, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు కోసం ఇంకా దరఖాస్తు చేసుకొని రైతులు రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ....మొత్తం జిల్లాలో 3వేల 320 యూనిట్లు మంజూరు అయ్యాయని అందులో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనే 1600యూనిట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ రోజు 30యూనిట్లు పంపిణి చేసుకుంటున్నామని తెలిపారు. మార్చి లోపు సబ్సిడీ వ్యవసాయ పనిముట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డిడి కట్టిన 15రోజులలో పనిముట్లు అందుతాయని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చెసుకోవాలని తెలిపారు.పాస్ బుక్ ఉన్న ప్రతీ రైతు విధిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేకపోతే ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ, సబ్సిడీ పథకాలు వర్తించవని సూచించారు.సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందుకుంటున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్, ఆర్డీఓ వెంకన్న, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, డిఆర్ డిఏ పీడీ వాసంతి, మండల వ్యవసాయ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, మున్సిపల్ చైర్మన్ వినయ్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, జవివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో తల్లాడ బిల్లుపాడు ఎన్టీఆర్ విగ్రహాలు ఆవిష్కరణ



తెలుగు గళం న్యూస్. తల్లాడ ఫిబ్రవరి 20: ఖమ్మం జిల్లా తల్లాడ రింగ్ రోడ్ సెంటర్ లో మండల కేంద్రంలోబిల్లుపాడు జెకె నగరం సెంటర్లో, తల్లాడ మండల కమిటీ అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించబోతున్న తెలుగువారి ఆరాధ్య దైవం, స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహం లు త్వర లో అంగరంగ వైభవంగా అన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని. రాజకీయాల్లో తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప మహోన్నత నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిల్లుపాడు గ్రామంలో విగ్రహం తాత కేతినేని రామారావు ఆదేశాల ద్వారా జిల్లా నాయకులు వాసిరెడ్డి రామనాథ 0 సారధ్యంలో బిల్లుపాడు గ్రామంలో ఏర్పాటు లోచేసిన జరిగింది, తెలుగుదేశం పార్టీగ్రామ శాఖ అధ్యక్షుడు నారపోగు ప్రసాద్ బాబు నాయకులు కొమ్మినేని రామయ్య, కేతినేని హరీష్,ధూపాటి భద్రరాజు, రెడ్డెం వీరమోహన్ రెడ్డి, తల్లాడ మాజీ అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరావు, సురేష్, రాయల తిరుమలయ్య, నున్న రామారావు, మాజీ మండల కో ఆప్షన్ ఎండి బాబు, దోనేశు, పరుచూరి కృష్ణ, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, సంఘసాని శ్రీను, పరుచూరి కృష్ణ, నాగరాజు, కన్నేటి పృద్వి, నాగండ్ల లక్ష్మణ్, జక్కంపూడి రామాంజనేయ, మాజీ ఎంపీటీసీ బత్తులరాందాస్, వేలపోలు కృష్ణ, తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరపోగు ప్రసాద్ బాబు, వేముల గోవిందు, సతీష్, బత్తుల అర్జున్ రావు, శరత్, రమేష్, ఎల్లయ్య, లాలయ్య, సీతయ్య,

అంబడిపూడి లెనిన్ ఉన్నారు

# గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ వేగవంతం చేయాలి-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే మరియు సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో అమలు చేస్తున్న ఈ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్రాజెక్టు పూర్తయితే జిల్లాలో రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడతాయని తెలిపారు.రహదారి నిర్మాణంతో వాణిజ్య రవాణా వేగవంతమవడంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని,ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని వివరించారు.భూసేకరణ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా చట్టబద్ధమైన విధానంలో భూ యజమానులకు సరైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టంగా ఆదేశించారు.భూ యజమానులతో నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేయాలని, ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని పొందడం ద్వారా మాత్రమే ప్రాజెక్టు సాఫీగా అమలవుతుందని ఆయన తెలిపారు.రెవెన్యూ శాఖ, నేషనల్ హైవే అధికారులు ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోపు భూసేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రాజెక్టు అమలులో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని, అధికారులు ప్రజలతో సానుకూలంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,ఆర్డిఓ హరికృష్ణ,గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్రాజెక్టు అధికారులు,ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.జిల్లా అభివృద్ధికి దోహదపడే ఈ ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు వెల్లడించారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీ - చైర్మన్, వైస్ చైర్మన్ పదవి బాధ్యతల స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు







తెలుగు గళం న్యూస్ వరంగల్ / వర్ధన్నపేట ఫిబ్రవరి 20: వరంగల్ జిల్లా పరిధిలోని వర్ధన్నపేటలో మున్సిపల్ చైర్మన్గా పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్గా నేతావత్ శీభారాణి--రాజేందర్ పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు నూతన చైర్మన్ మరియు వైస్ చైర్మన్ చేత పదవి స్వీకారం చేయించి, శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.తొలుత చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు పూజా కార్యక్రమాలు నిర్వహించగా వేద పండితులు ఆశీర్వాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, వర్ధన్నపేట పట్టణ సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం మరియు సమర్థవంతమైన పాలనతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి వర్ధన్నపేటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యేకు, సహకరించిన కౌన్సిలర్లకు చైర్మన్ సారంగపాణి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బెజ్జం పాపారావు, నూనవత్ కమిలి, మాలోత్ దేవేందర్, చిలువేరు రమ, తుమ్మల అరుణ, తిరుపెల్లి వాణి, మున్సిపల్ చైర్మన్ సుధీర్, జిల్లా పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, టౌన్ మరియు మండల నాయకులు, యువత, మహిళలు, జిల్లా, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కేఆర్.దిలీప్




తెలుగు గళం న్యూస్/ఫిబ్రవరి 20: హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు తనయుడు, వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. గ్రామానికి చెందిన యువజన నాయకుడు కొత్తూరు రాజు అకాల మరణం చెందడంతో వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, తక్షణ ఆర్థిక సాయం అందజేశారు. మృతుడి పిల్లల భవిష్యత్తు కోసం తన వంతు సహాయం చేస్తానని, ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.అదేవిధంగా అనారోగ్యంతో మృతి చెందిన బొక్కల ఐలయ్య గారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అయినవోలు మండలం యూత్ అధ్యక్షులు కత్తి సుధీర్ గౌడ్,అయినవోలు మాజీ ఎంపిటిసి బోల్లపల్లి మధు, అయినవోలు యూత్ వైస్ ప్రెసిడెంట్స్ ఎడ్ల జగన్, కొండేటి దిలీప్ , అయినవోలు గ్రామ యూత్ ప్రెసిడెంట్ తాటికాయలు ప్రశాంత్ , యువజన నాయకులు కందిక అనిల్ తాటికాయల హరీష్ , బరిగల వంశీ,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి"

## రాగమయి కు చీర సారే పెట్టిన మునగంటి దంపతులు"




సత్తుపల్లి, ఆర్ సి, ఫిబ్రవరి 20 (తెలుగుగళం) న్యూస్: సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు మండలం లింగాల గ్రామంలో మునగంటి శ్రీను అనే ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుని ఇందిరమ్మ ఇళ్లను సత్తుపల్లి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారుడు ఎమ్మెల్యే రాగమయిను తమ ఇంటి ఆడబిడ్డగా బావించి కుంకుమ పెట్టీ చీర,సారే పెట్టీ దీవించారు. వారికి రాగమయి కాంగ్రెస్ ప్రభుత్వం బహుకరిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఫోటో తో కూడిన చిత్రపటాన్ని ఇచ్చి శాలువ కప్పారు.గృహప్రవేశం సందర్భంగా జరిగిన సత్యదేవుని వ్రతంలో రాగమయి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో:కల్లూరు మున్సిపల్ చైర్మన్ దరావత్ మోహన్ నాయక్,వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,మట్టా అభిమానులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ ను మాడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

**త్రాగు నీరు, పారిశుధ్య పనులకు అధిక ప్రాధాన్యత**

**2050అవసరాలకు తగ్గట్లుగా త్రాగు నీటి సరఫరా కోసం డీటేయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేయాలని నిర్ణయం**

**50కోట్లకు సంబందించిన అన్ని పనులకు మార్చి నాటికి టెండర్లు పూర్తి చేయాలని నిర్ణయించాం**

**సోమవారం వరకు పారిశుధ్య కార్మికులు 3నెలల జీతాలు**

**అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు పాలన అందించాలి**

**నేను ఎమ్మెల్యే గా ఉన్నన్ని రోజులు అవినీతికి ఆస్కారం లేదు**

**ప్రజలకు నిజాయితీగా సేవలు అందించాలి**



తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఫిబ్రవరి 20: వచ్చే 5ఏళ్లలో మనందరం కలిసి స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చెందిన మున్సిపాలిటీగా అభివృద్ధి చేసుకుందామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు.స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ మొదటి పురపాలక సంఘం సర్వసభ్య సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, అధికారులు పట్టణాభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలపై, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్యం సమస్యల పరిష్కారానికి పలు ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ...పార్టీలకు అతీతంగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని అన్నారు. స్టేషన్ ఘనపూర్‌ను 'మోడల్ మున్సిపాలిటీ'గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేయాలని, చేపట్టే ప్రతి అభివృద్ధి పని భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను నోటి మాటగా కాకుండా డాక్యుమెంటేషన్‌తో అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.మున్సిపాలిటీ పరిధిలోని 18 ప్రధాన అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగిందని తెలిపారు.ప్రజాప్రతినిధులు నిత్య విద్యార్థుల్లా పనిచేస్తూ అభివృద్ధి సాధించాలని హితవు పలికారు.మున్సిపాలిటీకి వచ్చిన రూ.50 కోట్ల నిధులను ప్రాధాన్యత క్రమంలో వినియోగించి అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. డ్రైనేజీ సమస్యలు, అంతర్గత రోడ్ల మరమ్మతులు, వీధిదీపాల ఏర్పాటు వంటి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలాన్ని






దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పేదలు, మహిళలు, వృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా, జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని, వాటి పురోగతిపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, నేను, ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు.మున్సిపాలిటీ నిధులను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటే మరిన్ని నిధులు తెచ్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ....స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని మాడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే మనందరి లక్ష్యం అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు. వచ్చే 5ఏళ్లలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన మున్సిపాలిటీగా ఏర్పాటు చేయయాలని అందుకు ప్రజలు, అధికారులు సహకరించాలని తెలిపారు.ముఖ్యంగా అత్యధిక ప్రాధాన్యతగా త్రాగు నీరు, పారిశుధ్య పనులపై ఎక్కువ దృష్టి సారించాలని అన్నారు. 2050 అవసరాలకు అనుగుణంగా త్రాగు నీటి సరఫరా పై డీటేయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ రూపొందించాలని అధికారులకు సూచించారు. అదేవిదంగా ప్రస్తుత అవసరాలకు అవసరమైన చర్యలు వేంటనే చేపట్టాలని ఆదేశించారు.మున్సిపాలిటీకి మంజూరు అయిన 50కోట్ల పనులకు సంబందించి మార్చి మొదటి వారం నాటికి అన్ని అనుమతులు తీసుకొని టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని తెలిపారు.వార్డు కౌన్సిలర్లు మీమీ వార్డులలో క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి 50లక్షల రూపాయల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. అలాగే వార్డుకు 30ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి లిస్ట్ తయారు చేయాలని తెలిపారు.

ఎన్నికలతోనే రాజకీయాలు అయిపోయాయని ఇప్పుడు రాజకీయాలకు అతీతంగా వార్డులను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అందరం కలిసి అభివృద్ధి చేసుకుందామని ఇందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.సోమవారం నాటికి పారిశుధ్య కార్మికులకు 3నెలల జీతం అందించనున్నట్లు తెలిపారు. వచ్చే 2,3 నెలల్లో పారిశుధ్య కార్మికుల పెండింగ్ జీతాలు అన్ని చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ....ఎక్కడైనా మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత నిధులు వస్తాయి కానీ స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీకి మాత్రం ముందుగానే 50కోట్ల రూపాయల నిధులు వచ్చాయని అన్నారు. ఈ 50కోట్ల పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టడం తోపాటు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.వార్డులలో అన్ని పనులు ఒకేసారి చేపట్టాలెమని అలా చేస్తే ఏ పనిని కూడా పూర్తి చేయలేమని అన్నారు కావున ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టాలని తెలిపారు.అభివృద్ధి పనులలో జాప్యం లేకుండా చూసుకోవాలని, వార్డు కౌన్సిలర్లు, అధికారులు బాధ్యతయుతంగా పని చేయాలని అన్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మన ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.త్రాగు నీరు, పారిశుధ్య పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలు పై కూడా దృష్టి సారించాలని తెలిపారు. అందరం కలిసి స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని అన్నారు.కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్, ఆర్డీఓ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, మున్సిపల్ చైర్మన్ వినయ్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి-కలెక్టర్ రాహుల్ శర్మ

**నిర్మాణ పనులు వేగవంతం చేయాలి**





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రజలకు నాణ్యమైన, సమగ్ర వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో వైద్య ఆరోగ్య శాఖ, తెలంగాణ స్టేట్ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీజీ ఎమ్ ఐ డి సి) అధికారులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో కలిసి ఆసుపత్రిలో కొనసాగుతున్న వైద్య సేవలు, సిటీ స్కాన్, ఎమ్మారై యంత్రాల ఏర్పాటు, డయాలసిస్ సెంటర్ స్థాపన, నూతనంగా నిర్మిస్తున్న నాలుగో అంతస్తు పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన, అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించేందుకు శాఖల మధ్య సమన్వయం కీలకమని తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న నాలుగో అంతస్తు పనులను నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని, సీలింగ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఏసీ ఫిట్టింగ్, తలుపులు, కిటికీలు వంటి సివిల్ పనులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.ఎమ్మారై యంత్రం ఏర్పాటు కోసం అవసరమైన సాంకేతిక పనులు పూర్తి చేసి నిర్ణీత గడువులో సేవలు ప్రారంభించాలన్నారు. సిటీ స్కాన్ యంత్రం సిద్ధంగా ఉన్నప్పటికీ టెక్నీషియన్ కొరత వల్ల సేవలు ప్రారంభం కాలేదని గుర్తించి, వాకింగ్ ఇంటర్వ్యూల ద్వారా టెక్నీషియన్ నియామకం చేపట్టి త్వరితగతిన సేవలను ప్రారంభించాలని సూచించారు.ఆసుపత్రి ఆవరణలో ఖాళీగా ఉన్న డైస్ భవనంలో ఆఫ్తాల్మాలజీ, సైకియాట్రీ, ఫిజియోథెరపీ, డెంటల్ ఓపీలు ప్రారంభించి రోగులకు ప్రత్యేక వైద్య సేవలు అందించాలన్నారు. అలాగే 5 పడకల డయాలసిస్ సెంటర్‌కు మంజూరు లభించిన నేపథ్యంలో అవసరమైన గదులను గుర్తించి నీరు, విద్యుత్, ఏసీ వంటి సదుపాయాలతో త్వరలోనే ప్రారంభించాలని తెలిపారు.ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, చెత్త నిర్వహణకు తగిన డబ్బాలను ఏర్పాటు చేయాలని, గేట్ల వద్ద క్యాటిల్ ట్రాప్‌లు ఏర్పాటు చేసి పందులు, కుక్కలు సంచరించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ వెంకటరత్నం, టీజీ ఎమ్ ఐ డి సి ఇంజినీర్ రవి కిరణ్, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం -చైర్మన్ కోట రాజబాబు

**2026-27 బడ్జెట్‌కు సర్వసభ్య సమావేశం ఆమోదం**



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లిలో 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు కోట రాజబాబు అధ్యక్షతన నిర్వహించారు.సమావేశంలో బడ్జెట్ అంచనాలను సిద్ధం చేసి పౌర గ్రంథాలయ శాఖ తెలంగాణ హైదరాబాద్కు ప్రతిపాదనలు పంపుటకు సభ్యులు అనుమతి తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, నూతన పుస్తకాల కొనుగోలు, పాఠకులకు ఆధునిక సేవల అందుబాటు వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.గ్రామపంచాయతీల నుండి వసూలు కావలసిన గ్రంథాలయ పన్నును సకాలంలో జిల్లా గ్రంథాలయ సంస్థకు జమ చేయాలని జిల్లా పంచాయతీ అధికారులను కోరారు.గ్రంథాలయ పన్ను సమయానికి చెల్లించినట్లయితే పాఠకులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సంస్థ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టి. శ్రీలత, విద్యాశాఖ ప్రతినిధి కృష్ణమోహన్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి మోహన్, జిల్లా పౌర సంబంధ సమాచార శాఖ ప్రతినిధి రంజిత్, గ్రంథాలయ సిబ్బంది టీ.చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# అగ్నివీర్ వాయు రిక్రూట్‌మెంట్ ర్యాలీ -2026 పోస్టర్ ఆవిష్కరణ

**యువత దేశ సేవలో భాగస్వాములు కావాలి**

**:అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్**



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారత వాయుసేన ఆధ్వర్యంలో నిర్వహించనున్న అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ--2026 పోస్టర్‌ను శుక్రవారం అదనపు కలెక్టర్ పి.అశోక్ కుమార్ తన చాంబర్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ దేశ సేవకు అంకితభావంతో ఉన్న యువతకు భారత వాయుసేనలో చేరడం గౌరవప్రదమైన అవకాశం అని పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన అర్హులైన యువత ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో వాయుసేనలో చేరి దేశ రక్షణలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, నైపుణ్యం, దేశభక్తి వంటి విలువలను పెంపొందించుకునే ఉత్తమ వేదికగా అగ్నివీర్ వాయు సేవ నిలుస్తుందని ఆయన తెలిపారు.రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో భాగంగా శారీరక దారుఢ్యం, విద్యార్హతలు, అర్హత ప్రమాణాలపై యువత ముందుగానే అవగాహన పెంపొందించుకొని తగిన సన్నద్ధతతో పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వం యువతకు అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి అర్హ అభ్యర్థి వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ ఆర్మీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎల్. మహిపాల్ రెడ్డి,జిల్లా మార్కెటింగ్ అధికారి కె. ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆకేరువాగు చెక్ డ్యాం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**రూ.65 లక్షలతో నిర్మాణం మరమ్మ త్తులు..**

**రైతులకు సాగునీటి కష్టాలు తీరడమే ప్రధాన లక్ష్యం**

**ఎమ్మెల్యే నాగరాజు**





తెలుగు గళం న్యూస్/ఫిబ్రవరి 20 వరంగల్ జిల్లా :వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఆకేరు వాగుపై రూ.65 లక్షల అంచనావ్యయంతో చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ పనులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.. వర్ధన్నపేట పట్టణంతో పాటు పరిసర గ్రామాలలో భూగర్భ జలమట్టాలను పెంచడం, రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఆకేరు వాగుపై నిర్మిస్తున్న ఈ చెక్ డ్యామ్ వల్ల వందలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు, వేసవికాలంలో పశువులకు తాగునీటి కొరత తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.గత పదేళ్లలో ఆకేరు వాగు అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించిన ఆయన, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాగు పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే రూ. 65 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, నియోజకవర్గంలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నీటిపారుదల శాఖ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యటించిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్

## బాలల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ,ఆరోగ్యం, విద్యా ప్రమాణాలపై ప్రత్యక్షంగా పరిశీలన చేయడానికి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు బోర్ర వచన్ కుమార్ జిల్లా పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా ఆయన మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల,అంగన్వాడి కేంద్రం, మైనార్టీ బాలుర పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రి, సింగరేణి ఏరియా ఆసుపత్రి, అలాగే కాటారం చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్‌ను సందర్శించారు. విద్యాసంస్థలు మరియు సంక్షేమ కేంద్రాల్లో బాలల కోసం అమలవుతున్న పథకాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ ప్రతి శాఖ ప్రాధాన్య బాధ్యతగా భావించి కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారి ఆరోగ్యం, విద్య, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నవ సమాజ నిర్మాణానికి పునాది వేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బాల రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచనలు ఇచ్చారు. మైనార్టీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నియమిత హెల్త్ చెకప్ నిర్వహించాలని విద్యాసంస్థ ప్రిన్సిపాల్‌కు ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి బాలుడికి సమృద్ధిగా పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణను బలోపేతం చేయాలని సిడిపిఓ,సూపర్వైజర్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అనిల్ చంద్రరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మధుసూదన్, డిప్యూటీ సూపరింటెండెంట్ వెంకటరత్నం, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా, వెటర్నరీ డాక్టర్ కుమారస్వామి, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి మరియు సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలో బాలల సంక్షేమానికి సంబంధించిన సేవలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని అధికారులు పేర్కొన్నారు.

# ఎస్ఎస్ఐటి విద్యార్థులు సాఫ్ట్ వెర్ డెవలపర్ ఇంజనీర్ ఉద్యోగాలకు ఎంపిక



సత్తుపల్లి, ఆర్ సి, ఫిబ్రవరి 20(తెలుగుగళం) న్యూస్: ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలంలోని గంగారం గ్రామంలో గల సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు అండ్రీ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారి క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లో సాఫ్ట్ వెర్ డెవలపర్ ఇంజనీర్ ఉద్యోగాలకు ఎంపిక. సాఫ్ట్ వెర్ ఇంజనీర్ బి గంగారం సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు మరోక ప్రముఖ సాఫ్ట్ వెర్ కంపెనీ అయిన అండ్రీ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారి క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లో సాఫ్ట్ వెర్ డెవలపర్ ఇంజనీర్ ఉద్యోగాలకు 01)కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్(సియస్‌ఈ),02)కంప్యూటర్ సైన్స్ ఉ మెషిన్ లెర్నింగ్(సి యస్ యం),03) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డేటా సైన్స్ (ఏఐ ఉ డియస్), 04)ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఈసిఈ) ప్రస్తుతం నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులు 20మంది ఎంపికైనట్లు కళాశాల సెక్రటరియేట్ ఉ కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అండ్రీ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిదులు విద్యార్థినీ, విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించటం జరిగింది. ఈ ఇంటర్వ్యూలకు కళాశాల నుంచి 126మంది విద్యార్థినీ,విద్యార్థులు హాజరు అయినట్లు చెప్పారు. ఈ ఇంటర్వ్యూలను కంపెనీ యొక్క విధానంలో రాతపరీక్ష,టెక్నికల్ రౌండ్,హెచ్‌ఆర్ రౌండ్ మరియు మౌఖిక ఇంటర్వ్యూ ద్వారా సాఫ్ట్వేర్ డెవలపర్ ఇంజనీర్లుగా 20మందిని ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగిందని కంపెనీ ప్రతినిదులు కె.తిలక్ హెచ్ ఆర్ మేనేజర్, డి.నాగ సురేష్ సీనియర్ మేనేజర్, జె సిహెచ్.విజయ సాయి టీం లీడర్ టెక్నికల్, యం. రఘునాధ్ సీనియర్ సాఫ్ట్ వెర్ లీడర్ తెలిపారు. అనంతరం తిరిగి దాసరి మాట్లాడుతూ అదేవిధంగా సాఫ్ట్వేర్ డెవలపర్ ఇంజనీర్లుగా 01)సియస్‌ఈ విభాగం నుంచి 06మంది, 02)సి యస్ యం విభాగం నుంచి 09మందిని, 03)ఏఐ ఉ డియస్ విభాగం నుంచి 04 మందిని, 04)ఈసిఈ విభాగం నుంచి 01మందిని మొత్తం:20 మంది ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు. ఈ ఇంటర్వ్యూలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో తమ కళాశాల, విద్యార్థినీ, విద్యార్థులకు మాత్రమే నిర్వహించటం జరుగుతుందని చెప్పారు. 126మంది విద్యార్థినీ, విద్యార్థులు ఇంటర్వ్యూ లకు హాజరు అయితే మొత్తం:20 మంది సాఫ్ట్ వెర్ ఇంజనీర్ ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా సాఫ్ట్ వెర్ ఇంజనీర్లుగా కొలువులు సాధిస్తున్న పరంపరలో మరో అద్భుత అవకాశం అందిపుచ్చుకున్న తమ కళాశాల ఆణిముత్యాలు అత్యున్నత ప్రతిభ కనబరచి సాఫ్ట్ వెర్ డెవలపర్ ఇంజనీర్లుగా ఉద్యోగం సాధించారని వీరి యొక్క విద్య నైపుణ్యం క్షుణ్ణంగా పరిశీలించి వినూత్నవిషయాలపై విద్యార్థినీ, విద్యార్థులు కలిగి ఉన్న అవగాహన ద్వారా సాఫ్ట్ వెర్ డెవలపర్ ఇంజనీర్లుగా వివిధ కేటగిరిల్లో ఇంజనీర్ల ఉద్యోగానికి ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ఇంజనీరింగ్ చివరిసంవత్సరం పూర్తి అయిన వెంటనే ఉద్యోగంలో చేరవలసి ఉంటుందని ఉద్యోగాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు హైదరాబాద్ లో ఉద్యోగం చేయవలసి ఉంటుందని వీరికి జీతం సంవత్సరానికి =ం:3.0 ఎల్ పి ఎ ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి ,విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద లు వర్చువల్ గా విద్యార్థినీ, విద్యార్థినీలకు అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి శేషారత్నకుమారి విద్యార్థినీ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలో చదువుతుండగానే మంచి యంయన్ సి (ఎమ్ యన్ సి)కంపెనీలో ఉద్యోగం సాధించాలని ప్రతి ఒక్కరూ కలలు కంటున్నారు. కానీ ఈ పోటీ ప్రపంచంలో అది అంత ఈజీ అయిన పనికాదు. ఈ డిజిటల్ ప్రపంచంలో కేవలం సబ్జెక్టు పరిజ్ఞానంతో పాటు సాంకేతిక నైపుణ్యాలపైన మంచిపట్టు అవసరమే అలాగని క్యాంపస్ ప్లేస్మెంట్ లో ఒక్కసారి ఉద్యోగం వస్తే జీవితంలో స్థిరపడినట్లే అనుకోవచ్చు నేటి జాబ్ మార్కెట్లో కొత్త నైపుణ్యాలను ఒడిసి పట్టడంలో నిత్యం నిత్యవిద్యార్థిగా ఉండవలసిన అవసరం ఉంది ఈ నేపథ్యంలో క్యాంపస్ ప్లేస్మెంట్ లో ఉద్యోగం కొట్టాలని ముందుగానే సన్నద్ధం అయి ఉండాలి. పోటీతత్వం పెరగడం ఏఐ(ఎ ఐ) విస్తరించడం ఉద్యోగం మార్కెట్లో ఒడిదుడుకుల నేపథ్యంలో ఏ ఉద్యోగం అయినా సరే నిలదొక్కుకోవడం మంచిది అందువల్ల కళాశాలలో విద్యనభ్యసిస్తుండగానే కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలి. ఈ నేపథ్యంలో క్యాంపస్ ప్లేస్మెంట్ లో ఉద్యోగం కోసం ముందుగానే సన్నద్ధం అవ్వాలని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్.యాకూబ్ , కళాశాల ట్రైనింగ్ఉప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్:డియన్ వి కృష్ణారెడ్డి , అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు పాల్గొన్నారు. డిపార్ట్ మెంట్ ప్లేస్ మెంట్ ఇన్ చార్జీలు, కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్ ఉద్యోగ అర్హత సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# గ్రామీణ స్థాయి నుంచే అంతర్జాతీయ ఛాంపియన్లుగా తయారు చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం : వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య






తెలుగు గళం న్యూస్ హన్మకొండ: హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 2వ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్--రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలను స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల నుంచే క్రీడా ప్రతిభను వెలికితీసి, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే విధంగా క్రీడాకారులను తయారు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. 2036 ఒలింపిక్స్‌లో భారత్‌కు పతకాలు సాధించే దిశగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపారు. అథ్లెటిక్స్ విభాగాన్ని హనుమకొండకు కేటాయించినందుకు ముఖ్యమంత్రికి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. క్రీడలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని, విద్యతోపాటు క్రీడలు కూడా అవసరమన్నారు. ఆటల్లో గెలుపు--ఓటములు సహజమని, ఆటల్లో పాల్గొనడమే ఒక విజయం అనే భావనతో ముందుకు సాగాలని సూచించారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెరుగుతుందని, మెంటల్ ఫిట్నెస్, ఫిజికల్ ఫిట్నెస్ రెండూ అత్యంత ముఖ్యమని చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు కీలకమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎమ్మెల్యే గారి కృషితో సింథటిక్ ట్రాక్, బాక్సింగ్ స్టేడియం వంటి సదుపాయాలు పూర్తయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా మౌలిక వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి అశోక్, జనరల్ సెక్రటరీ సారంగపాణి, వైస్ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, డా+ఖీ సెక్రెటరీ ప్రతాప్, పిఈటి అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, ఏసీపీ నరసింహారావు, ఇతర క్రీడా అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భాషలలో తెలుగు లెస్స

### ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్"

### ఘనంగా అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలు"

### తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో విద్యార్థులను ప్రశంసించిన రాగమయి"






సత్తుపల్లి, ఆర్ సి, ఫిబ్రవరి20 (తెలుగుగళం) న్యూస్: శుక్రవారం సత్తుపల్లి పట్టణంలో లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాలులో ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో అంతర్జాతీయ మాతృ దినోత్సవంను పురస్కరించుకొని పట్టణానికి చెందిన టాలెంట్ పాఠశాల యాజమాన్యం నిర్వహించిన తెలుగు బుక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. వేమన శతకాన్ని వల్లే వేసిన 250 మంది ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు బహుకరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాగమయి మాట్లాడుతూ దేశ భాషలలో తెలుగు లెస్స అనే గుర్తింపు తెచ్చుకున్న గొప్పతనం మన తెలుగు భాషది అని తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే కు నిర్వాహకులు,విద్యార్థులు పుష్ప గుచ్ఛాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో: పట్టణ పురపాలక సంఘం చైర్మన్ మహమ్మద్ రెహానా బేగం కమాల్ పాషా,వైస్ చైర్మన్ బొంతు సుమలత,మండల విద్యాశాఖాధికారి నక్కా రాజేశ్వరరావు,వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సృజన సాహితీ సంస్థ నిర్వాహకులు,విశ్రాంత ఉపాధ్యాయులు,టాలెంట్ పాఠశాల ప్రిన్సిపాల్ పులి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 104 ఉద్యోగుల సమస్యలపై డీఎంఈ కార్యాలయం వద్ద బైటాయింపు



తెలుగు గళం న్యూస్ హైదరాబాద్ ఫిబ్రవరి 20: హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) కార్యాలయం వద్ద 104 ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బైటాయింపు నిర్వహించారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు భూపాల్ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధులు డీఎంఈను కలవడానికి కార్యాలయానికి చేరుకున్నారు. అయితే డీఎంఈ సమయం ఇవ్వలేదని సంబంధిత అధికారులు తెలియజేశారు. 104 ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై వినతిపత్రం సమర్పించి వెళ్లేందుకు సమయం ఇవ్వాలని కోరినప్పటికీ అవకాశం కల్పించలేదు. దీంతో యూనియన్ నాయకులు డీఎంఈ ఛాంబర్ ముందు కూర్చొని బైటాయింపు చేపట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులను పిలిపించారు. అయినప్పటికీ ఉద్యోగులు వెనక్కి తగ్గలేదు. తర్వాత డీఎంఈ సంబంధిత అధికారులను పిలిచి, 104 ఉద్యోగుల సమస్యలపై డిప్యూటీ డీఎంఈను కలవాలని సూచించారు. వెంటనే డిప్యూటీ డీఎంఈతో సమావేశమై, ముఖ్యంగా స్వంత జిల్లాలకు బదిలీలకు సంబంధించిన పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ డీఎంఈ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయితే స్వంత జిల్లాల ప్రక్రియను త్వరగా పూర్తి చేయని పక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు భూపాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నవీన్ కుమార్‌తో పాటు 104 ఉద్యోగులు సుభాష్, ఆదిల్, పురుషోత్తం, శ్రీనివాస్, రేవతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భారతి సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ఉద్రిక్తత... భారీగా పోలీసుల మోహరింపు




ఏపీ న్యూస్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): కడప జిల్లా కమలాపురం భారతి సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఫ్యాక్టరీ ప్రధాన గేటు వద్ద నల్ల లింగాయపల్లి రైతులు ఒక్కసారిగా ఆందోళనకు దిగారు. భారతి సిమెంట్ ఫ్యాక్టరీ కోసం తాము భారీగా భూములు కోల్పోయామని, తమకు ఉద్యోగాలు, పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్ల కార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. గ్రామస్తుల నిరసనకు భారీగా టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి మద్దతు తెలిపారు. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. ఈ క్రమంలో స్థానికంగా టెన్షన్ వాతావరణం నెలకొంది. తమకు న్యాయం చేయాల్సిందేనని రైతులు అంటున్నారు.

# మలకపేట యశోదా హాస్పిటల్ లో అధునాతన వైద్య సదుపాయాలు
# అనుభవజ్ఞులైన నిపుణులతో అత్యవసర సేవలు అందుబాటులోకి

తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఫిబ్రవరి 20, ఖమ్మం జిల్లా : ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మలక్ పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం ప్రాంతానికి చెందిన 33 సంవత్సరాల శ్రీమతి మరముల్ల ప్రియాంక (భర్త) రాంబాబు 12/06/2025 న వాంతులు , విరేచనాలు వంటి లక్షణాలతో కండర బలహీనత వల్ల మలకపేటలో యశోదా హాస్పిటల్ లో చేరారని వెంటనే సమగ్ర రక్తపరీక్షలు , బయోకెమికల్ మూల్యాంకనం మరియు బహుళ విభాగాల వైద్యుల పరిశీలన అనంతరం మొదట బయట హైపికలేమియా గా గుర్తించి అధునాతన చికిత్స కోసం అడ్మిట్ అయ్యారని పేర్కొన్నారు . ఆసుపత్రిలో చేరిన సమయంలో తీవ్రమైన పోటాషియం లోపం మరియు శారీరక అస్థిరత గమనించబడిందని అన్నారు . తీవ్రమైన ఎలక్ట్రోలైట్ అసమతుల్యతలు మరియు ఆటోఇమ్యూన్ సంబంధిత మెటబాలిక్ వ్యాధులు సకాలంలో చికిత్స చేయకవిత ప్రాణాపాయ స్థితులకు దారితీసే అవకాశం ఉంటుంది . ముఖ్యంగా హైపోకలేమిక్ పీరియాడిక్ ప్యారాలిసిస్ వంటి వ్యాధులు మూత్రపిండ సమస్యలు మరియు ఆటోఇమ్యూన్ రుగ్మతలతో కలిసివస్తే నరాల వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం చూపవచ్చు . ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ముందస్తు గుర్తింపు , సమగ్ర వైద్య మూల్యాంకనం మరియు బహుళ విభాగాల సమన్వయంతో కూడిన చికిత్స అత్యంత అవసరమన్నారు . హైపోకలేమిక్ పీరియాడిక్ పెరాలిసిస్ మెరుగుదలలో ప్రైమరీ షోన్స్ సింద్రోమ్ , డిస్టల్ రీనల్ ట్యూబ్యులర్ అసిడోసిస్ , సెంట్రల్ ఫాంటైన్ మైలినోలిసిస్ , కొత్తగా ప్రారంభమైన సిక్స్ హైపర్కలేమియా సరిచేయబడింది . రోగిని అత్యంత జాగ్రత్తతో పర్యవేక్షించే విభాగంలో ఉంచి , నియంత్రిత విధానంలో విటాషియం స్థాయిలను సరిచేయడం , ఎలక్ట్రోలైట్ సమతుల్యతను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ , ఆకస్మిక మార్పులు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నాము . చికిత్సలో భాగంగా తీవ్రమైన హైపోకలేమియా నియంత్రితంగా సరిచేయడం , సీల్స్ నియంత్రణకు యాంటీ ఎపిలెప్టిక్ మందులు , రీనల్ ట్యూబ్యులర్ ఆసిడోసిస్ కు తగిన చికిత్స ప్రైమరీ షోన్స్ సింద్రోమ్కు ఇమ్యూనోథెరపీ , చికిత్స సమయంలో వచ్చిన



హైపర్కలేమియాను వెంటనే గుర్తించి సరిచేయడం , న్యూరాలజీ , నెఫ్రాలజీ , రుమటాలజీ , క్రిటికల్ కేర్ , జనరల్ మెడిసిన్ తదితర విభాగాల వైద్యులు సమన్వయంతో చికిత్స అందించము . క్రమంగా రోగిలో కండర బలం మెరుగుపడి , ఏటాషియం స్థాయిలు స్థిరపడ్డాయి . హైపోకలేమిక్ పీరియాడిక్ ప్యారాలిసిస్ ప్రాణాపాయ స్థితికి దారితీసి వ్యాధి . తీవ్ర పొటాషియం లోపం వల్ల అకస్మాత్తుగా కండర బలహీనత మరియు శ్వాస సమస్యలు రావచ్చు . ముఖ్యంగా ఆటోఇమ్యూన్ మరియు మూత్రపిండ సంబంధిత కారణాలను గుర్తించడం అత్యంత కీలకం . సకాలంలో ఎలక్ట్రోలైట్ సరిచేయడం మరియు బహుళ విభాగాల సమన్వయం ఈ కేసులో కీలక పాత్ర పోషించాయి అని అన్నారు . ఫలితంగా ఆసుపత్రి చికిత్స సమయంలో రోగి స్థిరంగా కోలుకుని , కండర బలం మెరుగుపడి , ఎలక్ట్రోలైట్ స్థాయిలు సాధారణ స్థాయికి చేరి 18/06/2025న రోగిని స్థిర స్థితిలో డిశ్చార్జ్ చేసి , ఔషధాలు , ఆహార నియమాలు మరియు క్రమమైన ఫాలోఅప్ సూచనలు ఇచ్చాము . ఈ కేసు యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మలకపేట లో అందుబాటులో ఉన్న అత్యాధునిక నిర్ధారణ సదుపాయాలు , అనుభవజ్ఞులైన నిపుణులు మరియు 24 గంటల క్రిటికల్ కేర్ సేవల సామర్థ్యాన్ని మరోసారి చాటిచెప్పిందని అన్నారు.

## నూతన మున్సిపల్ చైర్మన్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి విఐపి కండువా కప్పిన మల్లూరు”
## రంజాన్ మాసం ఆరంభం సందర్భంగా అల్లాహ్ చిత్రం బహుకరించిన కుమార్ బుక్స్ అధినేత”



సత్తుపల్లి, ఆర్ సి, ఫిబ్రవరి20 (తెలుగు గళం) న్యూస్: ఈ నెల 11 న జరిగిన పురపోరులో సత్తుపల్లి పట్టణ మున్సిపల్ చైర్మన్ గా పట్టణానికి చెందిన ఆటో కన్సల్టెన్సీ వ్యాపారి,మట్టా దయానంద్ అనుచరుడు కమాల్ పాషా సతీమణి రెహానా బేగం కౌన్సిలర్ గా గెలిచి ఈ నెల16 న చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం పాఠకులకు విదితమే.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణంలో సుమారుగా 30 ఏళ్లుగా బుక్స్ఆ స్పోర్ట్స్ వ్యాపారంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న కుమార్ బుక్స్ అధినేత మల్లూరు సూర్యనారాయణ చైర్మన్ రెహానా బేగం కమాల్ పాషా దంపతులను వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి పట్టణ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అభివృద్ధి చేయడంలో అంబాసిడర్ లా దూసుకెళ్ళాలని ఆకాంక్షించారు.అనంతరం రంజాన్ మాసం ఆరంభం అయిన సందర్భంగా వారికి అల్లాహ్ చిత్రంతో కూడిన కేలండర్ ను మల్లూరు బహుకరించారు.ముందుగా సతీ పతులకు మల్లూరు విఐపి కండువా కప్పి సత్కరించారు. సూర్యనారాయణకు కమాల్ పాషా దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

## 2026-28 కొత్త మీడియా అక్రిడేషన్‌ల కోసం జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటుకు చర్యలు
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




తెలుగు గళం న్యూస్ జనగామ ఫిబ్రవరి 20: జనగామ జిల్లాలోని మీడియా ప్రతినిధులకు 2026–28 సంవత్సరాలకు సంబంధించిన కొత్త అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియలో భాగంగా జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 252 ప్రకారం కమిటీలో సభ్యత్వం పొందేందుకు అర్హత కలిగిన జిల్లాలోని మీడియా అసోసియేషన్లు, సంఘాలు తమ ప్రతినిధి పేరును అధికారిక లెటర్‌ప్యాడ్‌పై నమోదు చేసి ఫిబ్రవరి 23 ఉదయం 11 గంటల లోపు జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

కమిటీలో సభ్యుల విభజన:



బిగ్ తెలుగు డైలీ నుండి – ఒక ప్రతినిధి
ఉర్దూ డైలీ నుండి – ఒక ప్రతినిధి
మీడియం డైలీ నుండి – ఒక ప్రతినిధి
స్మాల్ డైలీ నుండి – ఒక ప్రతినిధి
ఎలక్ట్రానిక్ మీడియా నుండి – ఒక ప్రతినిధి
వీడియో జర్నలిస్ట్ నుండి– ఒక ప్రతినిధి
ఫోటో జర్నలిస్ట్ నుండి – ఒక ప్రతినిధి

ప్రభుత్వ ఉత్తర్వు 252 లోని రూల్ 3, సబ్ రూల్ 1(సి) ప్రకారం సూచించిన ప్రతినిధులు ఫుల్ టైం జర్నలిస్టులు అయి ఉండాలి. అదేవిధంగా బిగ్ డైలీ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు కనీసం 10 సంవత్సరాల అనుభవం ఉండాలి. మిగిలిన విభాగాల ప్రతినిధులకు కనీసం 5 సంవత్సరాల మీడియా రంగ అనుభవం తప్పనిసరిగా ఉండాలి.

గడువు అనంతరం అందిన ప్రతిపాదనలు ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోబడవని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన అంబటి రాంబాబు.. ప్రజాపోరాటాన్ని కొనసాగించాలని సూచన



ఏపీ న్యూస్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఇటీవలే జైలు నుంచి బెయిల్ పై విడుదలైన మాజీ మంత్రి అంబటి రాంబాబు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిశారు. తాడేపల్లిలోని జగన్ నివాసంలో కలుసుకొని పలు విషయాలు చర్చించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం పెడుతున్న తప్పుడు కేసులకు ఆందోళన చెందొద్దు అని ఎన్ని కేసులు పెట్టినా చట్టపరంగా ఎదుర్కొందామని భరోసానిచ్చారు. ప్రజా పోరాటం కొనసాగించాలని సూచించారు.

కొంతమంది పోలీస అధికారుల తీరును జగన్ తప్పు పట్టారు. టీడీపీ రౌడీయిజానికి బెదరకుండా ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించాలన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామీనిచ్చారు. ఆయన వెంట మాజీ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, దేవినేని అవినాష్, తదితరులు ఉన్నారు.

## సర్పంచ్‌లకు అదిరిపోయే ప్రభుత్వం గుడ్ న్యూస్




ఏపీ న్యూస్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సర్పంచులకు అదిరిపోయే శుభవార్త అందింది. నిధుల కోసం కొట్టుమిట్టాడుతున్న సర్పంచులకు ఏపీలోని కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగించుకునేలా వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు అనుమతి ఇస్తూ అధికారిక ప్రకటన చేసింది కూటమి సర్కార్. ఇందులో భాగంగానే ఏపీలోని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి అధికారిక ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి.

జనవరి 5వ తేదీన చేసిన తీర్మానాల మేరకు నిధులు వినియోగించుకోవాలని ఈ ఉత్తర్వులలో స్పష్టంగా వెల్లడించింది కూటమి సర్కార్. ఇప్పటికే పనులు చేసి, బిల్లుల కోసం రూల్స్ ప్రకారం నమోదు చేసుకున్న వాళ్లకు బిల్లులు ఇవ్వవచ్చని కూడా వెల్లడించింది చంద్రబాబు కూటమి ప్రభుత్వం. ఇక లేటెస్ట్ గా ఏపీలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో సర్పంచులకు భారీ ఊరట లభించింది. ఈ నిర్ణయంతో ఏపీలో ఉన్న పంచాయితీలలో పెండింగ్ బిల్లుల చెల్లింపులు కూడా వేగవంతం కాబోతున్నాయి. ఈ ప్రకటన వచ్చిన నేపథ్యంలో ఏపీలోని సర్పంచులకు ఊరట లభించనుంది.

ఆర్థిక వ్యవస్థపై పయ్యావుల కేశవ్ ప్రకటన

ఏపీలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో మంత్రి పయ్యావుల కేశవ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలోని వైసీపీ ప్రభుత్వం, ప్రతి శాఖలో కూడా పీకల లోతు బకాయిలు మిగిల్చి వెళ్లిందని ఫైర్ అయ్యారు. వాటిని కట్టేందుకే తమ కూటమి సర్కార్ నానా తంటాలు పడుతోందని వెల్లడించారు. ఎక్కువ వడ్డీలతో తెచ్చిన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించేలా సంప్రదింపులు జరుపుతున్నట్లు క్లారిటీ ఇచ్చారు. సుమారు 2000 కోట్ల మేర వడ్డీలు తగ్గించేలా తమ కూటమి సర్కార్ అడుగులు వేస్తుందని వ్యాఖ్యానించారు. ఇక మిగిలిన డబ్బుతో చాలా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని కూడా ప్రకటించారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి డౌట్ పడాల్సిన పనిలేదని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైసీపీ పార్టీ హానికరమనే విషయాన్ని కూడా గుర్తు చేశారు. వైసీపీ పార్టీ నెవర్ అగైన్, వన్స్ అగైన్ కూటమి అంటూ కూటమి ప్రభుత్వాన్ని ఉద్దేశించి పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు కూడా చేశారు.

## మొగుడు వద్దు.. ప్రియుడే కావాలి! పోలీసులను ఆశ్రయించిన వివాహిత



ఏపీ న్యూస్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): మొగుడు వద్దు.. ప్రియుడే ముద్దు అంటూ ఓ మహిళ పోలీస్ స్టేషన్ మెట్టెక్కి వార్తల్లో నిలిచింది. తల్లిదండ్రులు కట్నకానుకులు ఇచ్చి అత్యంత వైభవంగా పెళ్లి జరిపించినా.. ఈ మొగుడు నాకొద్దు.. నా లవర్ బాయే కావాలని ఏకంగా ఏపీ హోంమంత్రికే లెటర్ పెట్టింది ఈ ఇల్లాలు. కాకినాడ జిల్లాలో వెలుగుచూసిన ఈ ప్రేమికురాలి కేసు వివరాలు ఇలా ఉన్నాయి.

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామానికి చెందిన కిల్లాడి లీలమాధురికి 2025 నవంబర్ 28 గరవయ్య కోనేరు గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్‌తో వివాహం జరిగింది. అన్నవరం దేవస్థానంలో జరిగిన ఈ పెళ్లికి ముందు ఇరువైపుల నుంచి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కలిసి మాట్లాడుకున్న తర్వాత కట్నకానుకల ఇచ్చి తల్లిదండ్రులు వివాహం జరిపించారు. అయితే లీలమాధురి పెళ్లికి ముందే పాడేరుకు చెందిన యువకుడిని ప్రేమించింది. ఆ విషయం తెలిసే తల్లిదండ్రులు ప్రియుడిని కాదని.. మరో యువకుడితో వివాహం జరిపించారు. పెళ్లైన తర్వాత లీలమాధురి తన ప్రేమాయణం గురించి భర్తకు చెప్పింది. దీంతో తనను మోసం చేశారని భార్యను మానసికంగా, శారీరకంగా హింసించడం ప్రారంభించాడు. వాటిని తట్టుకోలేని లీలమాధురి భర్తను వదిలేసి ఇంటినుంచి వెళ్లిపోయింది.

విషయం తెలుసున్న ఆమె తల్లిదండ్రులు ఆమెకు నచ్చజెప్పి తీసుకొచ్చారు. భార్యభర్తలకు సర్దిచెప్పి మళ్లీ కాపురానికి పంపించారు. అయితే భర్త మళ్లీ తనను చిత్రహింసలకు గురిచేస్తున్నాడని, లొంగదీసుకునే ప్రయత్నం చేశాడని, ఆయన కట్టిన తాళితోనే చంపాలని చూశాడని లీలమాధురి ఆరోపణలు చేస్తోంది. ఓసారి తుని రైల్వేస్టేషన్‌కు తీసుకెళ్లి అక్కడా హత్యాయత్నం చేశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపింది. ఈ విషయం తన కుటుంబ సభ్యులకు చెబితే వాళ్లు కూడా అతడితో కాపురం చేయకపోతే మేము చంపేస్తాం అంటున్నారని, ఇంట్లో ఉన్న నన్ను చున్నీతో ఉరి వేశారని తీవ్ర ఆరోపణలు చేసింది.

తనను అనుమానిస్తూ, హింసించే భర్త వద్దని, అతడు అంటే నాకు ఇష్టం లేదని తెగేసి చెబుతుంది. తనను ప్రేమించే ప్రియుడే కావాలని, నేను అతడితోనే కాపురం చేస్తానని తేల్చేసింది. గురువారం ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి.. తనకు ఇష్టం లేని పెళ్లి చేశారని, ఆ భర్త, నా కుటుంబ సభ్యులు నన్ను హత్య చేయాలని చూస్తున్నారని ఫిర్యాదు చేసింది. ఇష్టం లేని భర్త వద్దు.. ప్రేమించిన ప్రియుడే కావాలని, అతడితోనే ఉంటానని, సాటి మహిళగా హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించి తనకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొంది. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. మరి పోలీసులు, హోంమంత్రి అనిత ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

## ఐదుగురు వైసీపీ ఎమ్మెల్సీలకు నోటీసులు.. విచారణకు రావాలని మండలి చైర్మన్ ఆదేశం



ఏపీ న్యూస్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఐదుగురు వైసీపీ ఎమ్మెల్సీల కు మండలి చైర్మన్ నోటీసులు జారీ చేశారు. ఈ నెల 26న విచారణ రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కాగా వైసీపీ ఎమ్మెల్సీలు కల్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, మర్రి రాజశేఖర్‌తో పాటు జయమంగళ వెంకట రమణ రాజీనామా చేశారు. ఈ లేఖను మండలి చైర్మన్‌కు పంపారు. అయితే ఈ లేఖలను పరిశీలించిన ఏపీ శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు తాజాగా వారికి నోటీసులు జారీ చేశారు. జయమంగళ వెంకట రమణను మాత్రం ఈ నెల 25నే హాజరుకావాలని నోటీసుల్లో మోషన్ రాజు పేర్కొన్నారు. జగన్ హయాంలో కల్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, మర్రి రాజశేఖర్, జయమంగళ వెంకట రమణకు వైసీపీ ఎమ్మెల్సీలుగా అవకాశం ఇచ్చారు. అయితే ప్రభుత్వం మారడంతో వీరు వైసీపీకి గుడ్ బై చెప్పారు. అంతేకాదు వేర్వేరు పార్టీలో చేరారు. దీంతో మండలి చైర్మన్ నిర్ణయాన్ని పెండింగ్ లో పెట్టడంతో వారంతా కోర్టుకు వెళ్లి తమ రాజీనామాలకు త్వరగా ఆమోదించాలని కోరారు. ఈ నేపథ్యంలో మండలి చైర్మన్ మోషెన్ రాజు నోటీసులు జారీ చేశారు. దీంతో ఎమ్మెల్సీ వ్యవహారంపై ఉత్కంఠ నెలకొంది.

## విద్యుత్ తీగలు తగిలి జేసీబీ డ్రైవర్ సజీవ దహనం



ఏపీ న్యూస్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్):అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలో శుక్రవారం ఉదయం హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. జేసీబీతో పని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు హైటెన్షన్ విద్యుత్ తీగలు తగలడంతో జేసీబీ డ్రైవర్ అక్కడికక్కడే సజీవ దహనమయ్యాడు. మృతుడిని విశాఖపట్నానికి చెందిన శ్రీనివాసరాజుగా పోలీసులు గుర్తించారు. సంఘటన సమయంలో జేసీబీ బకెట్ హైటెన్షన్ విద్యుత్ తీగలకు తాకడంతో ఒక్కసారిగా భారీ స్పార్క్ ఏర్పడి, డ్రైవర్‌కు తీవ్రంగా విద్యుత్ షాక్ తగిలింది. దీంతో జేసీబీ క్యాబిన్‌లోనే సజీవ దహనమై ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో ప్రాంతంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# హార్థిక్ పాండ్యా ప్రియురాలు మహికా ఆస్తులు ఎంతో తెలుసా ?



స్పోర్ట్స్ న్యూస్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): భారత స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ప్రియురాలు మహికా శర్మ పుట్టిన రోజు నిన్న జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆమెకు స్పెషల్ ట్రీట్ ఇచ్చాడు హార్థిక్ పాండ్యా. ఉదయం పూట స్విమ్మింగ్ పూల్ లో దిగిన ఫోటోలను పోస్ట్ చేసి, మహికా శర్మకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపాడు. ఇక సాయంత్రం ఆమెతో కేక్ కట్ చేయించాడు పాండ్యా. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోలు అలాగే ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

మహికా శర్మ బ్యాక్ గ్రౌండ్, ఆస్తుల వివరాలు

హార్దిక్ పాండ్యాకు కాబోయే భార్య మహికా శర్మ ప్రముఖ మోడల్, నటి అన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె వయసు 24 సంవత్సరాలు. 2000 సంవత్సరం ఫిబ్రవరి 19వ తేదీన జన్మించింది. ఆమెది ఢిల్లీ. హిందూ కుటుంబానికి సంబంధించిన వ్యక్తినే ఈ మహికా శర్మ. ప్రస్తుతం హార్దిక్ పాండ్యాతో డేటింగ్ లో ఉన్న మహికా శర్మ, త్వరలో అతన్ని పెళ్లి చేసుకోబోతోంది. ఇక హార్దిక్ పాండ్యాకు, మహికా శర్మకు ఎనిమిది సంవత్సరాల ఏజ్ గ్యాప్ ఉంటుంది. ఆమె నిత్యం యోగ, ట్రావెలింగ్, డాన్సింగ్, రీడింగ్ బుక్స్ లాంటివి చేస్తుంది. ఇక ప్రస్తుతం అందుతోన్న సమాచారం ప్రకారం మహికా శర్మ ఆస్తులు 3.4 కోట్లు మాత్రమే అని తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా, మొన్న వాలైంటేన్స్ డే సందర్భంగా మహికా శర్మ పేరు వచ్చేలా టాటూ వేయించుకున్నాడు హార్ధిక్ పాండ్యా.

# పాకిస్థాన్ ప్లేయర్లను బహిష్కరించిన ఆ 4 మేజర్ టీమ్స్!



స్పోర్ట్స్ న్యూస్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): క్రికెట్ ప్రపంచంలో ఇప్పుడు ఒక ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.. అదేమిటంటే.. ఇంగ్లాండ్ వేదికగా జరిగే 'ది హండ్రెడ్' లీగ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లను తీసుకోవడానికి ఆ నాలుగు మేజర్ జట్లు అస్సలు ఇష్టపడటం లేదట. దీనికి గల కారణాలు, అసలు ఏం జరిగిందో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

వివాదం ఏమిటంటే..

ఈ లీగ్‌లో మొత్తం 8 జట్లు ఉంటాయి. అందులో నాలుగు జట్ల (మాంచెస్టర్ సూపర్ జెయింట్స్, ఎంఐ లండన్, సదరన్ (బ్రేవ్, సన్‌రైజర్స్ లీడ్స్) యజమానులు భారతీయులే. అంటే మన ఐపీఎల్ జట్ల యజమానులే ఈ జట్లను కూడా కొనుగోలు చేశారు. భారత్–పాక్ మధ్య ఉన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా, ఈ భారతీయ యజమానులు తమ జట్లలోకి పాకిస్థాన్ ప్లేయర్స్‌ను తీసుకోకూడదని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ టోర్నీకి సంబంధించి 2026 మార్చి 11న మహిళా ఆటగాళ్లకు, మార్చి 12న పురుష ఆటగాళ్లకు లండన్‌లో వేలం జరుగుతుంది. ఈ టోర్నీలో పాల్గొనడానికి దాదాపు 18 దేశాల నుంచి 1,000 మంది ప్లేయర్స్ లిస్టులో ఉండగా.. అందులో 50 మందికి పైగా పాకిస్థాన్ ఆటగాళు ఉన్నారు. నిజానికి ఆటగాళ్ల జాతీయత ఆధారంగా వివక్ష చూపకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ, జట్లను కొనుగోలు చేసే విషయంలో యజమానులకు స్వయంప్రతిపత్తి ఉంటుంది. అందుకే వారు తమ వ్యాపార, రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా పాక్ ప్లేయర్లకు దూరంగా ఉండాలని అనుకుంటున్నట్లు సమాచారం. గత సీజన్లలో షాహీన్ అఫ్రిది, బాబర్ ఆజం, హారిస్ రౌఫ్ వంటి స్టార్ ప్లేయర్స్ ఈ లీగ్‌లో ఆడారు. కానీ ఇప్పుడు లీగ్‌లో భారతీయ యజమానులు పెరగడంతో, వారికి అవకాశాలు తగ్గిపోనున్నాయని ప్రచారం జరుగుతుంది. కేవలం ఐపీఎల్ లోనే కాకుండా, సౌతాఫ్రికా (20), యూఏఈ (20) లీగ్‌లలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోందని సమాచారం. సింపుల్‌గా చెప్పాలంటే.. భారతీయులు ఓనర్స్‌గా ఉన్న జట్లు పాక్ ఆటగాళ్లను కొనుగోలు చేయకపోవడంతో, వారు ఈ మెగా లీగ్‌కు దూరమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ఇది పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు ఆర్థికంగా, క్రీడాపరంగా పెద్ద దెబ్బ అని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రేయసితో పెళ్లికి రెడీ.. భారత క్రికెటర్ ఫోటోలు వైరల్



స్పోర్ట్స్ న్యూస్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): భారత స్టార్ క్రికెటర్ శిఖర్ ధావన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఒకప్పుడు భారత జట్టును ఒంటి చేత్తో గెలిపించాడు శిఖర్ ధావన్. ఓపెనర్ గా బరిలోకి దిగి.. ఇరగదీసే వాడు. రోహిత్ శర్మ ఒకవైపు ఆడుతుంటే మరో ఎండ్ నుంచి శిఖర్ ధావన్ తన పనిచేసుకుంటూ ముందుకు సాగేవాడు. అయితే ఎప్పుడైతే భారత జట్టులోకి శుభ్ మాన్ గిల్ వచ్చాడో? అప్పుడే శిఖర్ ధావన్ కెరీర్ క్లోజ్ అయిపోయింది. వచ్చిన అవకాశాన్ని గిల్ సద్వినియోగం చేసుకొని జట్టులో సెటిలైపోయాడు. ఈ దెబ్బకు శిఖర్ ధావన్ కెరీర్ ముగిసింది. ఆ తర్వాత క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన శిఖర్ ధావన్.. సోఫీ షైన్ అనే అమ్మాయిని ప్రేమించాడు. తన మొదటి భార్యకు విడాకులు ఇచ్చి, సింగిల్ లైఫ్ లీడ్ చేస్తున్న శిఖర్ ధావన్ కు, కిందటి సంవత్సరమే సోఫీ షైన్ పరిచయమైంది. వీళ్ళ పరిచయం కాస్త ప్రేమగా మారి ఇప్పుడు పెళ్లి దాకా వచ్చింది.

ప్రియురాలితో పెళ్లికి సిద్ధమైన శిఖర్ ధావన్: భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ తన ప్రేయసి సోఫీ షైన్ తో పెళ్లికి సిద్ధమైనట్లు ఫోటోలు బయటకు వచ్చాయి. లేటెస్ట్ గా సంగీత్ వేడుకల ఫోటోలు కూడా నేషనల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఢిల్లీలో జరిగిన ఈ సంగీత్ కార్యక్రమానికి స్నేహితులు, బంధువులు మాత్రమే హాజరైనట్లు చెబుతున్నారు. మరో రెండు రోజుల్లోనే సోఫి షైన్, శిఖర్ ధావన్ పెళ్లి జరగనున్నట్లు టాక్ నడుస్తోంది. ఇది ఇలా ఉండగా ఆస్ట్రేలియాకు చెందిన ఆయేషాను 2012లో పెళ్లి చేసుకున్నాడు శిఖర్ ధావన్. కొన్ని అనివార్య కారణాలవల్ల 2023లో విడాకులు కూడా ఇచ్చాడు. ఇక ఇప్పుడు ఐర్లాండ్ కు చెందిన సోఫి షైన్ ను పెళ్లి చేసుకోబోతున్నాడట.

# శ్రీలంకను పడగొట్టిన రాధ యాదవ్.. ఆసియా కప్ ఫైనల్లో భారత్..!



స్పోర్ట్స్ న్యూస్, 20 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): మహిళల ఆసియా కప్ రైజింగ్స్ స్టార్స్‌లో భారత ఏ జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. సెమీఫైనల్లో భారీ విజయంతో శ్రీలంకను ఇంటికి పంపి టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచింది. స్వల్ప ఛేదనలో ఓపెనర్ విందా దినేశ్(42), రాధా యాదవ్(32 నాటౌట్, 4–19) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడడంతో 5 వికెట్ల తేడాతో లంకను చిత్తు చేసింది. ఫైనల్లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది. బ్యాంకాక్ వేదికగా జరుగుతున్న మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్‌లో భారత ఏ జట్టు పంజా విసిరింది. లీగ్ దశలో అదరగొట్టిన టీమిండియా సెమీఫైనల్లోనూ చెలరేగిపోయింది. భారీ స్కోర్‌తో భారత్‌కు చెక్ పెట్టాలనుకున్న లంక ఆశలకు కెప్టెన్ రాధా యాదవ్ (4–19) అడ్డుకట్ట వేసింది. వికెట్ల వేటతో రెచ్చిపోగా.. ప్రత్యర్థి 118 పరుగులకే కుప్పకూలింది.

లంక జట్టులో ఓపెనర్లు సంజనా కవింది(31), హన్సిమ కరుణరత్నే(14)లను విడదీసి తనూజ కన్వర్ బ్రేకివ్వగా.. అక్కడి నంచి రాధా యాదవ్ తిప్పేసింది. మిడిలార్డర్‌ను పడగొట్టిన తను.. లోయర్ ఆర్డర్‌ను డగౌట్ చేర్చింది. ఆఖర్లో శశిని గుహ్మని(22) మాత్రమే రాణించగా లంక 118కి ఆలౌటయ్యింది.

విందా, రాధ దూకుడు: ప్రత్యర్థిని తక్కువకే కట్టడి చేసి సగం విజయం సాధించిన భారత్‌కు ఓపెనర్లు నందినీ కశ్యప(14), విందా దినేశ్‌లో (42) అదిరే ఆరంభమిచ్చారు. వీరిద్దరూ ఔటయ్యాక క్రీజునంటుకుపోయిన రాధా యాదవ్(31 నాటౌట్) లంక బౌలర్లను ధీటుగా ఎదుర్కొంది. అజేయంగా నిలిచి జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లింది. 5 వికెట్ల తేడాతో టీమిండియా జయకేతనం ఎగురవేసిన భారత్ ఆదివారం జరుగబోయే టైటిల్ పోరులో బంగ్లాదేశ్‌ను ఢీకొట్టనుంది.

# సినిమా న్యూస్

## మెగాస్టార్ తో మెగా సీక్వెల్
### కథ రెడీ చేసిన స్టార్ డైరెక్టర్

టాలీవుడ్‌లో ఓ క్రేజీ న్యూస్ వైరల్ గా మారింది. 'కల్కి 2898 ఏడీ' చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినిమా సత్తా చాటిన దర్శకుడు నాగ్ అశ్విన్, ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి కోసం ఒక అద్భుతమైన కథను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఫిలిం నగర్ వర్గాల్లో ఈ వార్త హాట్ టాపిక్‌గా మారింది. నాగ్ అశ్విన్ పురాణాలను, ఫాంటసీని కలిపి వెండితెరపై ఆవిష్కరించడంలో కల్కితో తన మార్క్ చూపించాడు.

ఇప్పుడు చిరంజీవి కోసం కూడా ఒక భారీ మైథలాజికల్ నేపథ్యం ఉన్న కథను రాసుకున్నారని సమాచారం. జగదేక వీరుడు అతిలోక సుందరికి సీక్వెల్ అనికూడా టాక్ నడుస్తోంది. త్వరలోనే ఆయన మెగాస్టార్‌ను కలిసి ఈ పూర్తి కథను వినిపించనున్నారని తెలుస్తోంది. ఒకవేళ మెగాస్టార్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే, తెలుగు సినీ చరిత్రలో ఇది మరో ల్యాండ్‌మార్క్ సినిమాగా నిలిచిపోవడం ఖాయం.ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ నిర్మించనున్నట్లు సమాచారం. ఇప్పటికే నాగ్ అశ్విన్‌తో 'ఎవడే సుబ్రహ్మణ్యం', 'మహానటి', 'కల్కి' వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన అశ్వినీదత్ ఈ మెగా ప్రాజెక్ట్‌ను కూడా రాజీ పడకుండా భారీ బడ్జెట్‌తో నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నారట. చిరంజీవి ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నప్పటికీ, నాగ్ అశ్విన్ లాంటి విజనరీ డైరెక్టర్ చెప్పే కథ వైవిధ్యంగా ఉంటే ఖచ్చితంగా ఓకే చెప్పే అవకాశం ఉంది. మెగాస్టార్ నటన, నాగ్ అశ్విన్ మేకింగ్ తోడైతే బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాయడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. మరోవైపు నాగి తన నెక్ట్స్ సినిమా కల్కి సీక్వెల్ పనుల్లోనూ బిజీగా ఉన్నారు.



## టాక్సిక్ టీజర్ రిలీజ్
### థియేటర్స్ తగలబడతాయేమో




కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న భారీ బడ్జెట్ టాక్సిక్. ఈ సినిమాపై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆ మధ్య యష్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ అయిన గ్లిమ్స్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇక ఇప్పుడు ఈ సినిమా నుండి టీజర్ ను రిలీజ్ చేసారు మేకర్స్. తాజాగా విడుదలైన ఈ సినిమా టీజర్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. మేకర్స్ ముందుగా చెప్పినట్టుగానే, ఈ టీజర్ ఊహించిన దానికంటే చాలా రెట్లు ఎక్కువ ఇంటెన్స్‌గా, పవర్‌ఫుల్ విజువల్స్‌తో ఉంది.

దర్శకురాలు గీతూ మోహన్ దాస్ ఈ చిత్రాన్ని ఒక పక్కా గ్యాంగ్‌స్టర్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెకెక్కించింది. టీజర్‌లోని వయలెన్స్ మరియు షాట్స్ చూస్తుంటే, ఈ సినిమా ఖచ్చితంగా 'ఏ' సర్టిఫికేట్ పొందే రేంజ్‌లో రాబోతుందని స్పష్టమవుతోంది. మునుపెన్నడూ చూడని విధంగా యష్ బాడీ లాంగ్వేజ్ మరియు లుక్స్ ఇందులో చాలా వైల్డ్ గా ఉన్నాయి. ఈ టీజర్‌లో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ గురించి. ప్రతి సన్నివేశాన్ని ఎలివేట్ చేసే విధంగా రవి బాస్రూర్ ఇచ్చిన సంగీతం అదిరిపోయింది. విజువల్స్ విషయానికి వస్తే, కొన్ని షాట్స్ అత్యున్నత ప్రమాణాలతో షూట్ చేశారు. సినిమాటోగ్రఫీ మరియు కలర్ గ్రేడింగ్ సినిమా మూడ్‌కు తగ్గట్టుగా చాలా డార్క్‌గా, ఇంటెన్స్‌గా ఉన్నాయి. మొత్తానికి 'కేజీఎఫ్' తర్వాత యష్ నుంచి వస్తున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మరో సునామీ సృష్టించడం ఖాయమనిపిస్తోంది.

## ప్రేమపై ఓపెన్ అయిన ప్రభాస్



టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ పెళ్లి గురించి గత కొంత కాలంగా ఎన్నో వార్తలు వస్తూనే ఉన్నాయి. అనుష్క నుండి కృతి సనన్ వరకు ఎంతో మంది హీరోయిన్ల పేర్లు వినిపించినా.. ప్రభాస్ మాత్రం ఎప్పుడూ తన నవ్వు తోనే సమాధానం దాటవేస్తూ వచ్చారు. కానీ తొలిసారిగా ఆయన తన మనసులోని అసలు కోరికను బయటపెట్టి ఫ్యాన్స్‌కు పెద్ద సర్ప్రైజ్ ఇచ్చారు. రీసెంట్‌గా విడుదలైన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా మంచి విజయాన్ని అందుకోవడంతో, ఆ మూవీ టీమ్‌తో ప్రభాస్ ప్రత్యేకంగా ముచ్చటించారు. ఇంటర్వ్యూలో హీరోయిన్ మానస వారణాసి చమత్కారంగా 'ప్రేమపై మీ అభిప్రాయం ఏంటి డార్లింగ్?' అని అడిగేసరికి ప్రభాస్ కాసేపు సిగ్గుపడ్డారు. 'ఇది నీ పర్సనల్ క్వశ్చన్ కదా' అంటూనే, ఎవరూ ఊహించని సమాధానం ఇచ్చారు. "నిజం చెప్పాలంటే నాకు కూడా ప్రేమలో పడాలని ఉంది. ఆ అద్భుతమైన ఫీలింగ్‌ను అనుభవించాలని ఉంది. ఆ మూమెంట్ కోసం నేను కూడా ఆతృతగా ఎదురుచూస్తున్నాను " అని ప్రభాస్ చెప్పారు. ఈ మాట వినగానే అటు ఇంటర్వ్యూ చేస్తున్న టీమ్, ఇటు సోషల్ మీడియాలో నెటిజన్లు ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఇప్పటి వరకు పెళ్లి అంటే తప్పించుకునే ప్రభాస్, ఇప్పుడు ప్రేమించాలని ఉంది అని చెప్పడం వెనుక ఏదైనా బలమైన సంకేతం ఉందా అని చర్చలు మొదలయ్యాయి. ప్రస్తుతం ప్రభాస్ వయస్సు 46 ఏళ్లు. ఆయన వయసు హీరోలంతా పెళ్లిళ్లు చేసుకుని సెటిల్ అయిపోయినా, ప్రభాస్ మాత్రం బాక్సాఫీస్ రికార్డులను వేటాడటంలోనే బిజీగా ఉన్నారు. అయితే తాజా కామెంట్స్ చూస్తుంటే, డార్లింగ్ త్వరలోనే తన జీవితంలోకి ఒక కొత్త వ్యక్తిని ఆహ్వానించడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. మరి ఆ సమయం ఎప్పుడు వస్తుంది? ప్రభాస్ మనసు గెలుచుకునే ఆ రాణి ఎవరు? అన్నది ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. డార్లింగ్ సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఆయన భారీ లైనప్‌తో తీరిక లేకుండా గడుపుతున్నారు. సలార్-2, స్పిరిట్, ఫౌజీ, కల్కి-2 వంటి చిత్రాల షూటింగ్స్‌లో బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ చిన్న సినిమాలకు తనవంతు సపోర్ట్ ఇస్తున్నారు.

## ఆ సినిమా చేసినందుకు బాధపడుతున్నాను
### -భానుప్రియ



తెలుగు సినిమా పరిశ్రమలో ఒకానొక సమయంలో స్టార్ హీరోయిన్లలో ఒకరిగా ఓ వెలుగు వెలిగిన నటీమణులలో భానుప్రియ ఒకరు. ఈమె ఆ సమయంలో స్టార్ హీరోలుగా కెరీర్ను కొనసాగించిన ఎంతోమంది నటులతో నటించింది. ఈమె గొప్ప డాన్సర్, తన డాన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. అలాంటి అద్భుతమైన క్రేజ్ ఉన్న ఈ నటి కొంతకాలంగా సినిమాల సంఖ్యను చాలా వరకు తగ్గించింది. తాజాగా ఈమె నాట్యం అనే సినిమాలో నటించింది. చాలా కాలం గ్యాప్ తర్వాత నటించిన సినిమా కావడంతో ఇందులో భానుప్రియ పాత్ర అద్భుతంగా ఉంటుందని చాలామంది భావించారు. అలా ఎక్స్పెక్ట్ చేసిన జనాలకు ఈ సినిమా ఆనందాన్ని కలిగించలేదు. తాజాగా భానుప్రియ ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. అందులో భాగంగా నాట్యం సినిమా గురించి, అందులో తన పాత్ర గురించి అనేక విషయాలను తెలియజేసింది. తాజాగా భానుప్రియ మాట్లాడుతూ... "నేను రీసెంట్ గా నాట్యం సినిమా చేశాను. కానీ అది నాకు ఆనందాన్ని ఇవ్వలేదు. అందుకు ప్రధాన కారణం మొదటగా ఆ సినిమాలో నాకు పాత్రను ఆఫర్ చేసిన టైంలో కథ చెప్పారు, అప్పుడు అద్భుతంగా ఉంది. ఒక కూతురిని ప్రోత్సహించే తల్లి పాత్రలో ఎంతో గొప్పగా అనిపించింది. ఆ తరువాత సినిమా స్టార్ట్ అయ్యి, పూర్తయ్యేసరికి నాకు చెప్పిన కథకు అక్కడ ఉన్నదానికి సంబంధం లేకుండా పోయింది. ఇక నా అభిమానులు కూడా ఆ సినిమా విషయంలో నిరుత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఆ సినిమా చేసినందుకు నేను కూడా ఫీలవుతున్నాను" అని భానుప్రియ తాజాగా కామెంట్ చేసింది.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.